## ప్రధాన పోషకులు.

---

శ్రీ శ్రీ శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారు,

రాజమహేంద్రవరము.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. 43.

శ్రీరామచంద్ర.

# నీతికథాముక్తావళి.

(ప్రథమభాగము.)



శ్రీమదాంధ్రమహాభారతమునందలి

గద్యపద్యాత్మకములగు నీతికథలు.

పాఠశాలలోఁ జదువుబాలురయుపయోగార్థము.

మూడవకూర్పు.

అద్దేపల్లి లక్ష్మణస్వామి,

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము,

రాజమహేంద్రవరము.

1922. వెల 0-

# పీఠిక



శ్రీమదాంధ్రమహాభారతమునుండి గద్యపద్యాత్మకములగు నీతికథలను బాలురయుపయోగార్థము యథారూపముగ బ్రకటించితిని. నీతితత్వవిశారదుండును మహాత్ముండునగు భీష్మునిచే ధర్మనిష్ఠాపరుండగు యుధిష్ఠురున కుపదేశింపఁబడిన యీధర్మోపాఖ్యానములు పురోభివృద్ధింగోరు బాలుర కవశ్య పఠనీయములని వేఱుగ వ్రాయనక్కఱలేదు. ఇట్టి నీతికథలను గల్పించి వ్రాయుటకంటె నీతితత్వముల కాదర్శస్వరూపమును వేదతుల్యమునైన మహాభారతమునుండిగ్రహించుటయే యుత్తమోత్తమంబని యెంచి యీవిధముగ నేర్చికూర్చినాఁడను. పాఠశాలాధికారులును దీనినాదరించి బాలురకుఁ బఠనీయ గ్రంథముగ స్వీకరించినచోఁ గృతకృత్యుఁడనయ్యెదను.

బాలాంత్రపు వేంకటరావు.



# విషయసూచిక.







# నీతికథాముక్తావళి.



## ప్రథమ భాగము.



### భీష్మకృత శ్రీకృష్ణస్తుతి.



సీ. శుచియును హంసుండు ♦ శుచిషత్తుఁ బరముండుఁ
బరమేష్ఠియును నగు ♦ భవ్యుఁ గొలుతు
మునులును సురలు నె ♦ వ్వనియున్నహాపెఱుం
గరు సర్వవిదుని న ♦ ప్పురుషుఁ గొలుతు
శ్రుతులు సెప్పఁగ మహా ♦ మతులు దుఃఖౌషధం
బుగ నెఱింగెడు పుణ్య ♦ మూర్తిఁ గొలుతు
లోకంబులెల్లఁగ ♦ ల్గుట నిల్చుట డఁగుట
తనయందయగు మహో ♦ త్తరునిఁ గొలుతుఁ

తే. బక్షిరత్నచయంబుఁ బు ♦ ష్పవ్రజంబుఁ
బంజరము త్రాసు నార యు ♦ పాశ్రియముగ
నుండుచాడ్పున విశ్వంబు ♦ నుండుటకు సు
ఖాస్పదంబగు పుండరీ ♦ కాక్షుఁ గొలుతు.



## వ్యాఘ్రగోమాయుసంవాదము.

క. సౌమ్యు లసౌమ్యులభంగిఁ
సౌమ్యులు సౌమ్యులవిధమున ♦ జననర! చిత్రా
గమ్యతఁ దోతురు వారని
సమ్యఙ్నిశ్చయతఁ గాంచు ♦ చందము సెపుమా.

వ. అనుటయు నాపగాతనయుం డేతత్ప్రయోజనం బైన వ్యాఘ్రగోమాయుసంవాదం బను నితిహాసంబుగల దాక ర్ణింపుమని యిట్లనియె.

ఆ. పురికయనఁగఁ బరఁగు ♦ పురిఁ బౌరికుండను
నృపతికూరకర్మ ♦ నిష్ఠఁ బరఁగు
నవిశ్రుభుండు వచ్చి ♦ యధిప! గోమాయువై
పుట్టెఁ బుట్టియుంగు ♦ బుద్ధిశోడ.

వ. ఇబ్భంగిం బుట్టి యానక్క మహితవ్రతశీలం బయి మాంసంబు దినక హింససేయక వనంబునం బతితఫలంబులుఁ బత్త్రంబులు నాహారంబులుగా వర్తించుచుండఁ దోడిసక్క లిది యేటివ్రతంబు మాంసంబేము దెచ్చియిచ్చెద ముపయోగిం చి సుఖివై యుండుమని ప్రార్థించిన నమ్మెయికిం జొరక దృఢ నిశ్చయతనుండై నంత నొక్కనాఁడు మృగంబుల కెల్లముఖ్యం బైన శార్దూలం బత్తెఱం గెఱింగి వచ్చి యగ్గోమాయువుతో నిట్లనియె.

క. నిను భాగ్యుఁడని యెఱింగితి
ననఘా! ననుఁజెందినిలిచి ♦ యతులసుఖము లం
దినమేలు నన్నుఁ గూర్చిరం
డనులోకము నిందయునుప ♦ నగునీశితున్.

వ. నాతోడి బాంధవంబు సేయుమనిన నగ్గోమాయు విట్లనియె.

క. నీ వాశ్రియణీయుండవు
గావే విను భోగపరము ♦ గాకున్నది మ
ద్భావనం బటుగావున నా
కేవచనములింపుసేయ ♦ విద్ధగుణాఢ్యా.

వ. అదియట్లుండె భోగంబులుగాకున్ననేమి నీకుఁ గార్యాకార్యంబులు నాయెఱింగిన తెఱంగున నుపదేశించుచు మైత్రిపాటించి యునికి గర్హణీయంబై భవదీయమూలభృత్యులసూయసేసి ఖేదింతురు దాన నొప్పమివచ్చు నీవు వారలు గలంచినఁ గలంగకుండుటకును నాబుద్ధిపాటించుటకును సమయంబుసేసి నన్ను మన్నించుకొనియుండు మట్లైన నీకడవర్తించియుండెదననుటయు నావ్యాఘ్రంబాభంగి నడపఁగలయదియై యియ్యకొని.

ఆ. సంతసంబుతోడ ♦ సమయంబుసేసిన
నెలమిఁబొంది నక్క ♦ పులికిబుద్ధి

పిల్లులొని సెఁ సెగి వ ♦ సంచెఁ సగియని
కేతనముచేఁ బులియుఁ ♦ బ్రీతిసలిపె.

వ. కొంకొకకాలంబునకు నమ్మృగరాజు మన్నించు విధంబును నగ్గోమాయువు దదీయహితాహితంబులరసి బుద్ధిసాచివ్యంబు సేయుతెఱంగునుజూచి మాపోపక యప్పులిమూలభృత్యులు దమలోనంగూడికొని యొక్కనాఁడు.

క. పులినమలెనుమాంసము వెర
వలవడఁ దా నపహరించి ♦ యానక్కకు వి
మ్ముల నిల్వంగావించిన
నిలయంబునఁగొందఁబెట్టి ♦ నేర్పారంగన్.

వ. ఉన్నంతి భక్షణపదార్థపరిరక్షణంబును దాన చే యునదగాపున నగ్గోమాయు వప్పునికింజొచ్చినమాంసంబుగానక యెవ్వరేని ముచ్చిలికొనుటగా నెఱింగినదియై శార్దూలంబున కెఱింగించిన నామ్రిచ్చిమి యప్పులి యరయందొడంగిన నె ప్పటిభృత్యులు గపటోపాయంబువన్ని.

క. నెమకిపరివార మమ్మాం
సము గనుతెఱఁగును ఘటింప ♦ శార్దూలముచి
త్తము నక్కవలన విరస
త్వము నొందిన నెఱ్ఱఁగి భృత్య ♦ తతియిట్లయెనిక్

ఆ. నక్క కేటివెరితము ♦ సురిక్కక యిమ్మాంస
మపహరించినపుడ ♦ యబ్బెనేసి

నేమిన్నైనఁజేయు ♦ నిదిపాపశీలంబు
గపటధర్మకంబు ♦ కంబుసువ్వె.

క. తాఁకఁట మాంసముఁ దినదఁట
యీనక్కయుబేలువ్రేట్టి ♦ నిన్నాళ్ళెను నీ
యాఁ మఱుమాటపలుకం
గా నోఁడుగు మిడియుండపఁ ♦ గార్యములయెడన్.

క. అనుటయు మృగపతిమనముసఁ
గనలుగదిరి నక్కఁబట్టఁ ♦ గాఁ బంచి వధిం
పనుబుప్ప దాని నంతియు
వినియప్పలితల్లిగరము ♦ వెసఁజనుదెంచెన్.

వ. చనుదెంచి యావ్యాఘ్రవరునితో నిట్లనియె.

క. ఇట్టియకృత్యంబులుగల
యిట్టిదె యీనక్క బేల ♦ నైతివి భృత్యుల్
వృష్టిం కోలెను కుటిలత
లెట్టిట్టివిసేయ రకట! ♦ మొఱుకగలిగెనే.

తే. బుద్ధిమంతునివలన దు ♦ ర్బుద్ధు లధిక
వలన హీనులు, పాపసి ♦ వలనఁజెసఁటె
వా రసూయలుసెయుదు ♦ రీరసమున
నింత యెఱుఁగంగవలవదే ♦ యీవు గొనుక.

క. ధర్మ మధర్మముభంగి న
ధర్మము ధర్మంబుమాడ్కిఁ ♦ తనయా! తోఁచున్

నిర్మలమతి దరయవలయు
ధార్మికతన కోరువాఁడు ♦ దనకేర్పడఁగన్.

క. వినుమీ గోమాయువు వ
చ్చినయంతటనుండి మనకుఁ ♦ జేసినహితముల్
గనుఁగొనఁగవలదె యీతర
మునవాఁడిటు సేయఁడను స ♦ మూహయువలదే.

క. హితుఁడగుమంత్రిం గుటిలుల
యతికపటోపాయములకు ♦ నగపడిచెఱుపన్
మతిఁదలఁతురె! పతి సుపరీ
క్షితంబుగావింపకొకటి ♦ సేయందగునే.

చ. అనవుఁడు నక్కరాఁబనిచి
యప్పులిఁ గౌఁగిటఁజేర్చి బాష్పముల్
గనుఁగవఁగ్రమ్మఁ బల్కులఁ ద
గంగడుఁ బెద్దయు గారవించిన
న్వినుము మృగేంద్ర! మున్నటుల
నీవు సభన్ననుమంచివాఁడు వీఁ
డని కొనియాడి యిష్టుదెగ
టార్చితి పెంపును నాదుమానమున్.

వ. అని పలికి గోమాయువు వెండియు.

క. నను నీవు పదస్థునిఁగా
ననఘా! చేయంగఁదలఁచి ♦ నప్పుడ నీభృ

త్యనికాయము కఱవ్రులఁబడ

కునికియు నాబుద్ధివినుట ♦ యును మఱవమికిన్.

వ. బాససేయవే యట్లుంగాక.

ఆ. ఎఱఁగిన్గమైన నెఱుఁగ ♦ కేనియు నొక్కని

భంగపెట్టి పిదప ♦ సంగతుఁడుగఁ

జేసికొనుటమేలె ♦ సిరిగలవానికి

నట్టినిలుపు వాని ♦ కగునెహితము?

క. అని వ్రాసి యారణ్యముఁకుఁ

జని యంశసదిశనొంది ♦ సద్భావఖ్యా

తి నెఱయఁ బరమస్థానం

బునకగ్గోమాయువరిగెఁ ♦ బురుషవరేణ్యా.

వ. ఈకథ పూర్వాపరవాక్యంబులయందలి తాత్పర్యం

బు నిరూపించి.

క. వానిరిమాటలఁదేలక

భావంబునఁ గీడుమేలుఁ ♦ బరికించి యస

ద్భావుని సద్భావుని నవ

నీవర! యేర్పఱుపనెఱుఁగ ♦ నేరగవలయుఁ.

—೦ಂ಼೦—

## ఉష్ట్ర చరిత్రము.



సీ. ఆలస్యమును గని • హాయత్వమునునొప్ప
పనిలేని పతి సుఖి • యైచరించు
వినుతొల్లియొకయుష్ట్ర • మనితరసాధ్య త
పంబుసేయఁగమెచ్చి • బ్రహ్మవచ్చి
యర్థించినదియేమి • యనిన నాలొట్టియ
యొప్ప నామెడ శత • యోజన ప్ర
మాణంబగుటకోర్కి • వాణీశ! నావుడు
నట్లగుంగాకని • యతఁడుసనియె,

తే. నదియు వరగర్వమున సహా • యంబునొల్ల
కలసభావతనుండుచు • వలచియొక్క
నాఁడు దనయట్టుసాఁచి కా • ననములోన
వంగికొని మేయఁగాఁ బెను • వానవచ్చె.

క. వచ్చినఁ దనమెడసాఁగిన
యచ్చటిగుహలోన నుత్త • మాంగంబిడి తా
నిచ్చమెయి నిదురవోవఁగ
విచ్చలవిడి నొక్కనక్క • వెలదియుఁ దానున్.

వ. అగుహసొచ్చెం జొచ్చి యాఁకటిపెల్లున నాలుం దానును నొక్కట నాలొట్టియ కుత్తుకకబళించి నెత్తురుంగం డలు నొండొండ మ్రింగందొడంగె నంత మేలుకని యాలొ

స్త్రీయమెడమఱల్చునంతకు నానక్కలు పరంబులు ద్రెవ్వం గఱచిన నెఱిదప్పి యయ్యుష్ట్రింబు నిర్గతప్రాణంబయ్యె న ట్లుచందంబుగాక నీవనాలస్యుండవును, ససహాయసంపన్నుండ వును నై నెగడు మనిన సజ్జనపతి యతనితో శత్రుండధిక బలుండైన నల్పబలుండగురా జేయోజ నాపదని స్తరించు నన వుడు పతంగు సముద్రసరిత్సంవాదం బాకర్ణింపుము దాన నీయడిగినయర్థంబు దేటపడియెడునని పలికి యిట్లనియె.



## సముద్రసరిత్సంవాదము.



తే. ఉదధి సుఖగోష్ఠినుండి తా • నదులతోడ
మీతటంబుల తరువులు • మీరునొంగి
తెఱిమిప్రాఱనఁ గూలు వే • తసములేల
పెఱికిపోనవి మీకేమి • ప్రియమొనర్చె.

వ. వాని నున్మూలింప మీకు శక్యంబు గామింజేసి యో వానికింకఁజేటువాటిల్ల దిదియేమి యనవుడు గంగ యి ట్లనియె.

క. బిగువెడలక నిలిచిపడున్
నగములువేతసచయంబు • నమ్రంబై పై
ల్లగు మావేగముగడపి యె
సగొనుఁబురాస్థితిన బ్రిదుకు • సమకూరంగన్.

వ. అనియు నాప్రబ్బలిచెట్లతెఱంగుఁగనుంగొని.

ఆ. అరిన్నపాలుపెంపు ♦ నాత్మీయశక్తియు
నెఱిఁగి మూర్ఖవృత్తి ♦ నెదురుపడక
యుచితవృత్తి నతని ♦ యుద్ధతి మేవడిఁ
గడపి హీనబలుఁడు ♦ సెడక నిలుచు.



కుర్కురనీచత్వముం దెలుపునట్టియితిహాసము.



సీ. వినుమొక్కయితిహాస ♦ మనుపమంబగు తపం
బునఁ బేర్చువాఁడొక్క ♦ మునివరేణ్యు
నాశ్రమంబున దద్ద ♦ యాఁవిశేషంబున
నిఖిలజంతువులును ♦ నచటఁ బ్రీతి
వసియించి సుఖముండు ♦ వానిలో నొక్క కు
ర్కురమెప్డుభక్తిమైఁ ♦ గొలిచితిరుగు
నమ్మునిమెలఁగిన ♦ యచట నెల్లనుదాను
వర్తింపనొకదువ్వి ♦ వైరమెత్తి
తే. కఱవవచ్చిన నమ్ముని ♦ కడకుఁబాఱు
తెచ్చె నాకుక్క నాతఁడు ♦ దీప్తరూప
మైనదువ్విగాఁజేసిన ♦ నదిగడంగి
కవియ భయమంది పాఱెను ♦ నక్కవియుదువ్వి.

సీ. అట్లుబెబ్బులివచ్చి ♦ యడలినబెబ్బులిఁ
గాఁజేసి గెలిపించెఁ ♦ గరుణమెఱయ
నొకమత్తకరిఁజూచి ♦ యోటునైనొదిఁగిన
నుద్ధతిఁగరిఁజేసి ♦ యొసఁగె జయము
సింహంబు దెసభీతిఁ ♦ జెడి పాఱుతెంచిన
ఘనసింహముఁగఁజేసి ♦ గర్వమిచ్చె
శరభంబుధాటికిఁ ♦ జకితమైన నుదగ్రి
శరభంబుఁజేసి ♦ యుత్సాహిఁజేసె
తే. నిట్లుదివసక్రమంబున ♦ నెక్కుడైన
సత్త్వముఁగఁ జేయఁగాఁ గుక్క ♦ శరభభావ
మండితంబయి తిరుగుచు ♦ నుండిపూర్వ
వాసనానీచమగు మనో ♦ వర్తనమున.

వ. ఇట్లని విచారించె

చ. ననుఁగనిరొయుంచుసత్త్వము మ
సంబున బెగ్గిలి పాఱునప్పుడీ
మ్మునివరుఁ డిట్లపోలె గృప
మొక్కలమై శరభంబుగాఁగఁ జే
యునో తగదాని నట్లయిన
నుద్ధతి నాకుఁ జరింపఁగాదుగా
వున నితనిన్ వధింతు వెర
వున్ బలమున్ సరియుల్లసిల్లఁగన్.

తే. అనువిచారంబు దివ్య బో ♦ ధాత్ముఁడైన
యమ్మునీశ్వరుఁడెఱింగి యా ♦ యధమజాతి
యున్నతస్థితినొందుఁగునే ♦ మున్నపోలెఁ
గుక్కయయియుండుఁగా కన్నఁ ♦ గుక్కయయ్యె.

వ. కావునం గులహీనులు మానసీయులుగా రట్లుం
గాక విశేషం బాకర్ణింపుము.

చ. కులమనిపట్టి చిత్తముఁ
గూరినకీడరయంగ లేకయ
గ్గలపువిభూతి దుష్టునకుఁ
గల్గఁగఁజేయుట గర్జమెట్లు భృ
త్యులమదియున్నరూపరసి
యుత్తమ మధ్యమహీనరూపమా
త్రలకుఁ బెగంగ నెయ్యయి ప
దంబులనిచ్చుట నీతి భర్తకున్.

## కాపవ్యోపాఖ్యానము.

సీ. అవనీశ! పారియా ♦ త్రాచలంబునునుండు
నొకబోయ ధర్మసం ♦ యుక్తబుద్ధి
వింటనేర్పరి మృగ ♦ వితతిపరికారజ్ఞుఁ
డారణ్యదేశసం ♦ చారశాలి

తల్లికిఁ దండ్రికిఁ ♦ దద్దయుభక్తిఁ గొనై
ఫలమూలమధుమాంస ♦ ములను మేలి
కూషి గూరలు సమ ♦ కొల్పి వారికిఁ దృప్తి
యావహించుచు శయ ♦ నాసనాదు

తే. లగుపదార్థముల్ హృద్యంబు ♦ లుగ నొసర్చు
వలయునాహారములు ముని ♦ వరులకిచ్చుఁ
బగఱఁ దొడరినఁ బరిమార్చు ♦ భండనమున
నొకఁడ వేవురనైన మ ♦ హోగ్రగతుల.

క. కాపవ్యుండను పేరను
దీపించినయతని భూరి ♦ తేజముగని ర
క్షావరుఁడువలయు మనకని
యాపాలమునఁగల్గు దస్యు ♦ లందఱుఁ దమలోన్.

ఆ. అతనిఁ దమకునెల్ల ♦ నాధిపత్యముసేయు
వానిఁగా వరించు ♦ వారుగాఁగ
నిశ్చయించి కూడి ♦ నెమ్మిమైఁ జనుదెంచి
కాంచియిట్టులనిరి ♦ గారవమున.

క. బలవిక్రమసంపన్నుఁడ
వలఘుచరిత్రుఁడవు మమ్ము ♦ నందఱఁ బ్రభునై
తలకొని రక్షింపుము నీ
వలచినపనిగొనుము పుత్రి ♦ వర్గముఁబోలెన్.

వ. అనిన విని యతండు వారల కిట్లనియె.

సీ. పశుజనమునిజన ♦ స్త్రీజనంబులఁ జంప
గాఁ దెచ్చినాఁడైనఁ ♦ గడఁగిమీఁద
గవియుక పొడుచుట ♦ కల్మషం బంగనాఁ
జెఱఁబట్టఁదగదు వి ♦ శేషమొకఁడు
పిసుఁడెచ్చిన త్త్వజా ♦ తిని బెంటఁజంపుట
పాపంబు గోవుల ♦ బ్రాహ్మణులను
సంకటపెట్టంగఁ ♦ జనదు తత్తియహిం
తముగోరి పూనియు ♦ ద్ధంబు సేఁత
తే. యధికపుణ్యంబు సత్య క్రి ♦ యావిఘాత
మాచరించుట గడుదోష ♦ మవనిఁ బ్రజకు
బాధగావించి కుడిచి శ ♦ వంబుదోలుచు
పురువుగతి చది వోలియంగ. ♦ బొలియునతఁడు.

వ. అని చెప్పి మీరలీధర్మాధర్మంబు లెఱింగి నాపంచి తెలుంగునఁ దిరిగెదరేని మీకు ముఖ్యుండనయి సత్యంబు సౌఖ్యంబులంబెనుప మీయోగక్షేమంబు లరసెద ననియెఁ దానికి వారండఱుఁ బ్రీతింబొంది యాతనివచనంబున వర్తించి వర్ధిల్లి రిట్లుకాపవ్యుండు సాధులకు హితంబగునట్లుగా వ్యసులం బాపంబులకుంబాపి తానును వారును నిహపరసిద్ధులం బ్రశస్తి వహించె.

క. కాపవ్యోపాఖ్యానము
పాపహరము దీనిశ్రవణ ♦ పఠనము లటవీ

వ్యాపారక్షేమంకర
రూపములగు నన్యున్యగవి ♦ రోషములఁబెంచుఁ గర్ణ



## దీర్ఘదర్శిమొదలగుమత్స్యములయుపాఖ్యానము.



వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను దీర్ఘదర్శియుఁ బ్రాప్తకాలజ్ఞుండును, దీర్ఘసూత్రుండును ననుమత్స్యంబులుమూఁడు జలచరబహుళంబగు నొక్కయేటిమడుపునం దమలోసంబంధముగలిగి యుండునవి. వేసవిసొచ్చిన దీర్ఘదర్శి దక్కటిరెంటిని గూడంబిలిచి.

క. మనుపింకఁగఁ బాతెను నీ
రెడఁ దెచ్చిన నొండుచోటి ♦ కేఁగఁగ రాదె
ప్పుడు నింకనినీళ్ళలుగల
మడువునకుంబోవవలదె ♦ మనకిట్టియెడన్.

తే. అనినఁ బ్రాప్తకాలజ్ఞుఁ డి ♦ ట్లనియె నేది
ప్రాప్తమయ్యెనకార్యంబు ♦ భంగినెఱిఁగి
యప్పటికిఁదగినట్లు సే ♦ యంగవలయు
నూనితోపాయవృత్తి నే ♦ మఱుటలేక.

వ. అనిన నయ్యిరువురు దెఱంగుల పలుకులు విని దీర్ఘసూత్రుం డిట్లనియె.

క. జడనిధిచండంబున ని
మ్మడువొప్పఁగ నిప్పుడేమి ♦ మాలెను నిమ్మో
నడిచిపడ రిత్తనెవ్వగ
లుడుగుడు మఱిపూచికొంద ♦ మొయ్యనతతితోన్.

క. అనుటయు నిదగర్జముగా
దని పల్కుచు నీక్ష్ణదర్శి ♦ యంబుస్రోతో
జనితాభయమగుపథములఁ
జనినొచ్చెం బెద్దమడువు ♦ సమ్మదలీలన్.

వ. తక్కిన రెండును నందనిలిచె నిట్లు నిలిచిన యమ్మ
త్స్యద్వయంబునకు భయంబు పుట్టం గతిపయదివసంబులకు.

క. బాఱుడునీరెడల్తెవ్వఁగఁ
దాఱబెడిదమైన యెండ ♦ దనుకఁగ నివ్వరం
బాఱె మడు నంతవేడుక
కాఱులు జాలరులుపొచ్చి ♦ క్రందుకొనంగన్.

క. వెరవున నూఁతిల నెత్తెలఁ
గరముల మత్స్యములఁబట్టి ♦ కడుసంతసమును
బొరయుచుఁ దాళ్ళన్నల్గువ్వఁగఁ
గరమూహించుకొనిఁ బ్రాప్త ♦ కాలజ్ఞుండున్.

క. ఇం దొకత్రాడుగఱచి యే
నొందంగా గుచ్చినట్లు ♦ యుండెద వీరి

క్రింగుకొనుట నూసంగ న
మందలి నడి యెడల విడిచి ♦ మనుప్రుదక్షి సెదర్.

క. అని యొకగుదిమీాలనిసుమ
నెనయుంగాఁదూఱకఱచి ♦ యురదొడలఁ దాఁ
హొరంగఁబట్టుకొని గ్రు
చ్చినచందముదోఁప మూర్ఛఁ ♦ జెందినభంగిన్.

వ. ఉన్నంత వేఁట దీక్షే యగ్గుదిగలయతంను.

క. తెలినీటరొంపిపసోనం
దొలుచు నెడం ద్రాసువిడిచి ♦ దురితంబునకుం
దొలఁగి పొరదప్పి యందొక
జలచరమున్న యెడ కేగె ♦ సంభ్రాంతగతిన్.

క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం
డిట్టట్టరుగఁగ నుపాయ ♦ మేది యొకనిచేఁ
బట్టువడెఁ దనదు డెందము
పట్టునదలి చకితవికల ♦ భావేంద్రియుఁడై.

క. విను దొదవ్వులఁగార్యము
గనికొనవలయుపని మున్న ♦ కావింపఁగ నే
రనిజనుఁడు దీర్ఘసూత్రుం
డనుసమ్మత్స్యంబుభంగి ♦ నాపదనొందున్.

తే. అప్పటికిఁ దోఁచినట్టులు ♦ దప్పకుండ
ననువుతో ధృతిగల్గి కా ♦ ర్యంబునడపు

నితరఁపు పుత్త్రజాలమ్ముఁ ♦ యిట్లు పోలెఁ
బరమసంశయ మయ్యెను ♦ బ్రియకుఁ గాంచు.

క. దుర్వృత సనాగతములగు
కార్యము లూహించికని తి ♦ గంజేయు నయా
చార్యుఁడు సౌఖ్యముఁ గోరయును
నార్యస్థితి దీర్ఘదర్శి ♦ యనుమీనుక్రియ.

పలితరోమశులను మూషికమార్జాలంబులసంవాదప్రకారము.

సీ. అడవిలో నొకమఱ్ఱి ♦ యొప్పగున లాఁగలఁ
బలితుంబను నొక్క ♦ యెలుక యుండు
నమ్మఱ్ఱి నీడమీఁద ♦ ననిశంబు రోమశుం
డను పిల్లి నసియించు ♦ నాసమీప
మున సంజకడ నిత్య ♦ మును మృగంబుల కురు
లొడ్డి వేఁకువవచ్చి ♦ యొక్కమాలఁ
డగపడ్డవానిఁగాం ♦ చరుగు నొకప్పు డా
హారంబునకుఁ బెల్లి ♦ యచటఁ దరుగఁ

తే. బోయి యురిఁ బడియుండంగఁ ♦ బొంచి మాచి
భయముదక్క యవ్వేటునఁ ♦ బలితుఁ డెరకు
గుఱ్ఱమ్మరఁగఁ జందఱికుండను ♦ గూబపులుఁగు
హరితుఁడనియెడు ముంగియు ♦ నంతఁ దోఁచె.

వ. ఎరకై వచ్చి యిట్లుదోఁచిన నయ్యెలుక యాగెంటి బొరికిందప్పిపోనరామిఁదలంచి బెగ్గలించియు ధైర్యంబుకలిమిం గార్యంబూహించి యప్పిల్లిం గొంకొకసేపుం జనుదెంచి దాని తో నిట్లనియె.

క. ఉండేని వ్వేఁ గొఱకె యిప్పుడ
నెరవారఁగ నీకునేను ♦ విడుగరచేయన్
దొరకొనుట నీదుభాగ్యం
బగిత్వముదొలంగి మైత్రి ♦ యలవఱుపుమదిన్.

క. ముంగికి గూబకు నగపడి
యంగంబులువడఁకుచున్న ♦ యని నాకిమ్మై
సంగతిగలిగిన నీయు
త్సంగంబుననుండి భయము ♦ దక్కుదునేనునన్.

చ. అనవుడుఁ బిల్లియిట్టులను
నాత్రశరణ్యుఁడ నయ్యెదట్టి నీ
కనఘ! హితంబుసేయవల
దయ్యె! జగత్పతిసాక్షిగాఁగ ని
ప్పని దగఁబూనితిన్ వెఱపు
వాసి ననుం గదయంగరమ్ము వ
చ్చిన నకులంబు గూబయును
జేరఁగనేరవు నాకునోటన్.

ఆ. అనిన నట్లయగుట ♦ నాత్మనెఱింగియు
కాదె సంధియైన ♦ నాదు బ్రదుకు

సీహవిహగరాయునిం ♦ నిజమగుటూహించి
నిన్నుఁ జెందె బుద్ధి ♦ నిశ్చయంబు.

క. అని పలికి పల్లిడగ్గఱ
యనయము నిశ్శంకవృత్తి ♦ నయ్యెలుకనసిం
చినఁజూచి యయ్యెలుకం
బును నకులము నచటు వాస ♦ మోయనిజేచ్చెన్

క. నకులము నులూకమును భో
కకు సంతసమందియుండి ♦ గ్రక్కున నమ్మా
పికి మయ్యూరి చేరులు గొఱు
కక యలసత నల్లనల్లఁ ♦ గఱచుచునుండెన్.

వ. అమ్మెయిఁ బలితుండగు నకులము యయ్యూరిం గొఱుక కుండుట యెఱింగి రోమశుండిట్లనియె.

క. తగునే యిట్లు కృతార్థుఁడ
వగు నీవురగొఱుకకిట్లు ♦ లాలస్యమునేఁ
తగుట కృతఘ్నతకును నెల
వగుటొప్పనె కొఱుకకడఁక ♦ నవోద్రిహాఁడవై

చ. అనుటయు నెల్క యిట్టులను
నాశ్రితరక్షణశీలు నిన్నుఁగ
నునఁ బొరయంగ నిత్తునె క
డుం జెముగుందనమేను భీతి నూ
నినమదితోడ నమ్మమిన
నెట్టనయయ్యూరిఁ ద్రెంపనిమ్మెడన్

మనమునఁ నెగ్గుగాఁగొనకు
మాలనిఁగాంచి యప్పుడెంచెదన్.

క. ఉరిఁబాసి యేమిదలఁతో
యరిత్వమున వినుము ప్రబలుఁ ♦ డైనయతనితో
నెరపున సంధియొనర్చియుఁ
గరంబు నమ్మమియ నీతి ♦ గాఁ గొందురు బుధుల్.

ఉ. మాలనిరాకఁ గాంచి భయ
మగ్గలమైన మనంబుతోడ న
క్కాలమునందు నిటుఁ జనఁ
గానలయుక్ వెసమాని పైకినా
మాలయముం జొరన్ సమయ
మప్పుడ నాతనుగాన సత్రికి
న్మేలొనరింతు నమ్ము మిది
నిక్కము గర్జము నీవెఱుంగవే.

క. అనవుడు నల్లైలతలఁప
వినుము భవత్ప్రాణరక్ష ♦ వెసఁ జేసితి నే
ననఘా! నీవును నమ్మియు
నను నాపదఁ బాపవలదె ♦ నమ్మిరయమునన్.

ఆ. అనినఁ బిల్లికిట్టు ♦ లను నెల్కవేగిర
పడకు ముచితకాల ♦ భావ్యమైన
యత్నవధిగదా న ♦ మగ్రిఫలత్వంబు
నొందు నొందుదలఁప ♦ కూరకుండు.

వ. అని యిట్లు పలితుండును, రోమశుండును నొండొ రులతో మాటలాడుచుండ వేకువయయ్యె నట్టియెడ.

క. తనతోఁ గొందఱు గుక్కలఁ
గొని యేతేరంగఁ గేలఁ ♦ గ్రూరకృపాణం
బును భీకరభంగిగ వెసఁ
జను దెంచెన్ మాలఁడధిక ♦ సంరంభమునన్.

ఆ. పరిఘనాముఁడైన ♦ పాపాత్ముఁగనిభయ
మడరఁ బిల్లి యిట్టు ♦ లనియె నింక
నేమిసేయువాఁడ ♦ నిదెవచ్చెజముదూత
వోలె సత్వరముగ ♦ మాలవాఁడు.

క. అనిన విని యొడ కోడకు
మనుచుం దెగఁగొటికి వేగ ♦ మయ్యూరిఁ బలితుం
డనయముఁ జకితాత్ముండై
చనియెన్ రోమశుఁడు నవని ♦ జముపైకి వెసన్.

చ. ఎలుకయు బొక్కలోపలికి
నేగి ముదంబునఁ బొంచిచూడ సం
కులముగ నేగుదెంచి పరి
ఘుండురి నుగ్గగుటెల్లఁ జూచి ని
ష్ఫలతకుఁ జిత్తమెంతయు విషా
దమువొందఁగఁబోయెఁ, బిల్లి య
య్యెలుకకు నిట్లనుం జెవికి
నింపగుభంగి నుదాత్తరీతిగన్.

ఆ. మేలుసేసి తగిన ♦ మిత్త్రునిఁబడసి త
త్సుచరితములవచ్చు ♦ సుఖము లనుభ
వింపఁజూచుటుడిగి ♦ వేర్పడియుండుట
యరయ నీతివిదుల ♦ తెరువుగాదు.

చ. అనఘ! భయంబునొందుటిది
యారయ బేలఁదనంబు నెమ్మిమై
మునున చునమ్మి చెంది భయ
మోక్షణముం గని నాకుఁ జాలమే
లొనరఁగఁజేసి నీవు మది
నుల్లమునం దగవిశ్వసింపకీ
ట్లునికి సుఖంబె నాదు సిరి
కుక్షుఁడవయ్యెదు రమ్ము ప్రీతితోన్.

క. బలవంతులైన చుట్టం
బులు నేనును నీకు మేలు ♦ వొనరింపఁగ ని
మ్ములమనుట యొప్పదేననుఁ
గలసిమనుము విడువుశంకఁ ♦ గనుమఖిమతముల్.

వ. అని విని పలితుఁడు రోమశునితో నీపలుకు లుచి
తంబులు నామాటలు వినుమని యిట్లనియె.

చ. అరులనమిత్రులం దెలియ
నారయు టెంతయు సూక్ష్మకృత్య మ
వ్వేన వతిదుస్లభంబ రులు
వీరననుండియు మిత్త్రభావముం

బొరయుటయుఁ సుహృజ్జనుల
పోలికగల్గియు శత్రుతాగుణ
స్ఫురణమొకప్డు సూపుటయుఁ
జాతుముగాదె ధరిత్రి నెల్లెడన్.

వ. కావున నిన్నుఁ బెద్దయుం గడియుట గర్జంబు గాదు నీవును మద్వశగతిం బొందుటఁ జూచితేనియు నేమఱుం జన దె ట్లంటేని.

క. బలవద్రిపులు ప్రయోజన
ములకై లోఁబడుట గల్గుఁ ♦ బోలముల నేనుం
గులు దీమంబులపజ్జఁ ద
గిలి నెట్టన పట్టువడిన ♦ క్రియఁ జతురమతీ!

చ. అంయెడ మిత్రభావమొక
యప్పుడు కార్యము పొంటెఁగల్గిన
న్వైరవునఁ బాముఁ బట్టునెడ
నిక్కము నమ్మక దానివాతికిఁ
గరము దోలంగఁ జేయునరు
కర్జమువట్టి చరించు టొప్పదే
పొరుగున నుండి నీకు హిత
ముం దగఁ జేసెదనెప్డుపంచినన్.

మ. విను నీ కామిషమేను నీయెడఁ గడుఁ
విశ్వాసముం బూనిచే
రిన నీచిత్త మొకప్డు డుద్గతవికా

రీభూతమై దుర్వినో
దనహింసారతినొందు నీసుత సుహృ
ద్బంధువ్రజంబేని ముక్
సనుఁగన్నన్ సహియింప దాత్మఁగరుణ
స్మస్నింపు మిట్లుండెదన్.

వ. అని యంతనిలువక.

క. బలితపుటుర్రిఁబడి పేరాఁ
కలితో రేయెల్లనున్న ♦ కతమున నీకుం
జలిది వలసి పిలిచెద విటు
వలయునె నీపలుకునమ్మ ♦ వత్తునె చేరన్.

ఆ. అనుచు నిట్టుదలఁప ♦ నగునె మత్ప్రాణర
క్షకుఁడవై ననిన్ను ♦ శతృఁగాఁగఁ
దలఁతునే కృతజ్ఞ ♦ తయుఁ బౌరుషంబును
గలుగి నేను వెఱవ ♦ వలవ దనఘ.

వ. అనిన రోమశునకుఁ బలితుం డిట్లనియె.

క. నీవలన నేను బ్రదికితి
నీవును నాకతన మాల ♦ నికి నగపడ వై
తీవిధమునఁ గల్గు సుహృ
ద్భావము సాలు నినుఁ జేరఁ ♦ దగ దిటమీఁదన్.

వ. ఇవ్విధంబునకు శుకుని వాక్యంబులుం గలవాకర్ణిం
పుము.

క. బలవంతుఁడైన శత్రుని
వలనఁ బ్రయోజనము గలిగి ♦ వలను కలిమిఁగాఁ
గలసియు నదిగడచనఁగాఁ
దొలఁగవలయు నమ్మనేనిఁ ♦ దుదిఁగీడొలయున్.

ఆ. నమ్మఁదగనివారి ♦ నమ్మకయున్నది
తగినవారినైనఁ ♦ దద్ద నమ్మి
యుండఁదగదుతన్ను ♦ నొరులునమ్మునట్లు
యుండి యొరులనమ్మ ♦ కునికి నీతి.


వ. ఇట్టిద బ్రదుకు తెరువగుటంజేసి.

క. నినుబోంట్లను నమ్మక యే
నును బ్రదికెద ననఘ! నీవు ♦ నుం గని చండా
లునియట్టివారిమాయలు
నినుఁబొందకయుండబ్రదుకు ♦ నెఱిఁబొమ్మింకన్.

క. అనిన విని సిగ్గుపడి తన
చనుచోటికిఁ జనియెఁ బిల్లి ♦ నమ్మతిఁబలితుం
డును వేఱొకతగులాఁగకుఁ
జనినముచితవర్తనమున ♦ సౌఖ్యముఁబొందెన్.

క. పలుపగఱవలనియాపద
దలఁగుటకును రిపు నహీన ♦ తరునైనఁ దనుం
గలపికొని బ్రదుకుటకు ని
మ్ముయెలుకయుఁ బిల్లియును వెరవు ♦ లెఱిఁగించెదగన్.

## బ్రహ్మదత్తునితోఁ బూజనియనుశకునికైన సంవాదప్రకారము.



సీ. బ్రహ్మదత్తుండనఁ ♦ బరఁగిననరపతి
నగరఁబూజనియను ♦ నామ మొప్పఁ
జతురభాషిణియొక్క ♦ శకునివర్తిలుచుండు
నది పిల్లఁబెట్టియుం ♦ బారఁ బండ్లు
దెచ్చి యర్మిలి దాని ♦ కిచ్చుచో మేలెఱి
యధిపుపుత్రునకిచ్చు ♦ నందుఁగొన్ని
వాఁడును మచ్చిక ♦ వచ్చి యప్పిల్లతోఁ
జల్లాటమాడుచు ♦ సంచరించు

ఆ. నొక్కనాఁడు దాది ♦ యొద్దలేకుండ న
ద్దారకుండు పిల్ల ♦ తల నగల్చి
చంపె దానితల్లి ♦ చనుదెంచి కని మది
నిట్టులనియె శోక ♦ మెసక మెసఁగ.

తే. అకట కూడిమెలంగి యే ♦ మొకటియైన
నర్థి నిదియును దానును ♦ ననుభవించుఁ
బట్టియాడుచునుండు ని ♦ ష్పాపజాతి
పసుచు చంపెనె యిట్టు దీని ♦ మిడుక మిడుక.

ఆ. రాచకొడుకుగాఁడె ♦ రాచవారికి నేటి
పరిచయంబు వేగ ♦ కరుణవిడుచు

హితవు మఱచు రాజు ♦ లెందు నమ్మికనుఁ బా
త్రములె సమదమతులు ♦ కార్యరతులు.

క. ఈపగదీర్చెదనంచుం
గోపంబున రాజుకొడుకు ♦ గుర్విణులు రెంటన్
జేపడునట్లుగ గోళ్ళన్
వే పెఱికి రయమునఁ గగన ♦ వీథికి నెగసెన్.

వ. ఎగసి యచ్చోట బ్రహ్మదత్తుండు విన నిట్లనియె.

క. చేసె నఘము దత్ఫలముం
జేసెతంగుడిచెఁగాని ♦ శిశువు నెడను నా
చేసిన కార్యములే దేఁ
జేసితి మాఱొంటుగీడు ♦ సెందదు నన్నున్.

చ. అనవుడు బ్రహ్మదత్తుఁడది
యట్టిద నీదెసఁ గీడు లేదు నీ
చనుటకు నామనం బతివి
షాదముఁబొందెడుఁ దొంటియట్ల న
మ్మి నిలువుమన్నఁ బూజని శ
మించు నెయ్యొంటొరు చేతఁ బడ్డ యీ
పెనుబగనొంది మాటపస
బెల్పడి క్రమ్మఱఁ జేరు టొప్పునే.

వ. అనిన విని యతండు.

క. చేసినదానికి మాఱుగఁ
జేసినఁ బగ యంతతోడ ♦ జెడుఁగాక గుణుల్

జాసిన నమ్మికలు విడచి
నోసము చెట్టుదాఁగ నుట్ట ♦ తమ్ముల్ జనుమా.

వ. అనిన పూజనికి శకుని యిట్లనియె.

క. నెయ్యము సెడును మాటల
గెయ్యఁబనుపు న్నెపగము ♦ దక్క నొకనికిఁ జా
నయ్యెఁ గల కయ్య మతి చే
టయ్యె నొకటిమూఁడుఁ గాక ♦ యది మేలగునే.

ఆ. వినుము నేలఁ దోచి ♦ కోసినను, దాఁగూడ
నైన, మాటమాట ♦ నైన, నాఁడు
వారియెడను గెడు ♦ వారకే చేసినఁ
బగ జనించు నిట్టి ♦ భంగు లైదు.

ఆ. పగయుఁ గల్గెనేనిఁ ♦ బోయునె గూఢమై
నార్తి నగ్ని యున్న ♦ నూడ్కి నుండుఁ
గాన నమ్మ బేల ♦ కాలాంతరంబున
నైనఁ జెడును సంది ♦ యంబు వలదు.

క. జననీజనకసహోదర
తనూభవులసఖులనమ్మఁ ♦ దగ గనినన్ నె
న్నున్ననమునఁ బగ గలవారలఁ
జనునే నమ్మంగ వినుము ♦ చతురవచనముల్.

వ. అనుటయు బ్రహ్మదత్తుండిట్లనియె.

క. కాలవశంబునఁ గెడు
న్నేలును జనులకునుమాఁడు ♦ నీకును నాకే

వాలి యవి సేయవచ్చునె
చేలనె యే సంత యేల ♦ పెడఁ బాయంగన్.

వ. అనిన విని శకుని యతనిమొగంబునఁ జూడ్కి నిలిపి యిట్లనియె.

క. విను చల్లనిమాటలలో
మునిఁగి యలుక గుబ్బతిలు, స ♦ ముద్రిజలములో
సన యుండి యాఱు కెప్పుడు
గనగన మనుబాడబాగ్ని ♦ కరణినరేంద్రా!

క. అని పలికె యవిశ్వాసము
మనమున నెలకొల్పి ♦ రాజు మాటలకుం దే
లనివెరవుతోడ నాప్రా
జని దన కిమ్మైనయెడను ♦ జనియెఁ గుమారా.

వ. అదియునుంగాక.

క. జననాథునకు నవిశ్వా
సనిరూఢత వలయు నెల్ల ♦ జనములయందుం
దనుఁ దనసిరిఁ గాచుటకై
యని నీతులు సెప్పుదురు బృ ♦ హస్పతిముఖ్యుల్.



## విశ్వామిత్రచండాలసంవాదము.



క. ఏ పాని తొల్లి త్రేతా
ద్వాపరములసంధినొక్క ♦ వఱపు ధరిత్రి

తాపంబుఁ జేసె జనముల
పాపంబున వత్సరములు ♦ పండ్రెండధిపా.

సీ. ఏఱులుఁ జెఱువులు ♦ నిప్పురఁ గర్సనము లెం
దును జెడఁ దరులతా ♦ దులును గమర
భూమియుఁ బసఁ దూల ♦ గోమహిషాదిజీ
వధనంబుఁ బొలియ భూ ♦ వరులు మేర
దప్పి లోకములోని ♦ ధాన్యముల్ గొన నధ
ర్మం బంతకంతకుఁ ♦ బ్రబల నధిక
లనదలఁ జెఱుపంగ ♦ యాగముల్ దేవతా
పూజలు నెడలంగ ♦ భూసుర పౌ

ఆ. ముఖము లైనవర్ణ ♦ ములచొప్పు దప్ప నా
హారరహితజనము ♦ లచట నచటఁ
బడఁగఁ జూడ ఘోర ♦ భంగిగాఁ దఱచయ్యె
డొక్కలున్నవారి ♦ కెక్కుభయము.

వ. అట్టిసమయంబున.

క. మునిపతి విశ్వామిత్రుఁడు
దనయాఁకలి కెందు మెలఁగి ♦ ధైర్య మెడలి యో
దనమాంసమూలఫలములు
జనులనడిగి యెందుఁ బడయఁ ♦ జాలక డప్పిన్.

వ. తూఁగాడుచుం జనువాఁడు ముందట.

చ. పసరపుఁబ్రేవుప్రోవులును
బందులడొక్కలుఁ గుక్కపుఱ్ఱెలున్

ముసుఁగువడంగ భూమిశల
ముం దఱచారఁగఁ గప్పుచుఁ బుడిం
బస గొంకయింత లేక పెఱ
ప్రాణులనుం బొరిఁగొంచుఁ నష్ట గా
గ్న్యసనతఁ గూరు యున్న వెలి
వాండ్రపల్లెకు జేరియయ్యెడన్.

వ. ఆర్తిఁనొంది యిటుసటుం బోవంజాలక నేలం బడియుం డి ప్రాణంబులువోవుటకు నుపేక్షింపందగదు; ప్రాణరక్షణంబ పరమధర్మం బని విచారించి తగు నుపాయంబు చింతించువాఁ డప్పుడ చంపి తిత్తొలిచి గాలిగొన్నై చినకుక్కకలిమంబుఁగ నుంగొని.

క. ఇది దిప్పు నిప్పు డియ్యెడ
నొదవదు ప్రాణంబు గావ ♦ నొండొకఁ డెదియున్
మది నూహింపఁగ బ్రుచ్చిమి
నొదవించికొనంగవలసి ♦ యున్నది నాకున్

తే. ప్రాణములువోవకుండంగఁ ♦ బరిహరింప
నొం డుపాయ మెయ్యదియు లే ♦ దుండెనేని
బ్రుచ్చిమియు ధర్మమగు నధ ♦ మునిధనంబు
గొనుట యందును ముఖ్యమై ♦ చనుట గలదు.

వ. కావునఁ జండాలధనం బగునారమే యమాంసంబనపహ రించి ప్రాణహాని పరిహరించుకొందునని నిశ్చయించియుండి యర్ధరాత్రం బగుటయుఁ జండాలురెల్ల నిద్రింప మెల్లన లేచి

చని యమ్మాంసంబు వట్టి తిగిచిన నచ్చేరువ నిద్రించుచండా
లుండు విధివశంబున మేలుకని నీవెవ్వండవు మాంసంబు
మ్రుచ్చిలించెదవు నిద్రవోవం జుమ్ము నిన్నుఁ బొరిగొనియెద
ననుటయు భయంపడి గ్రక్కున నమ్మునిపతి యేను విశ్వా
మిత్రుండనని పలికిన వాఁడు వినయంబున శయ్యడిగ్గి కరుణం
గన్నీరొలుకం బ్రణమిల్లి కేలుమొగిడ్చి మహాత్మా! నీతలం
పేమియని యడిగిన నతండు సాంత్వవచనంబుల నిట్లనియె.

చ. దరికొనునాఁకలిం దనువి
దాహముపుట్టెనిఁ బ్రాణహానికిం
బరిహారణంబు సేఁత కిది
పాపమయ్యెనను గుక్కపంజుడే
భరపడిమ్రుచ్చిలించెద వి
భావసుఁ డెంతశుచిత్వసంపదం
బొరసియు సర్వభక్షకతఁ
బొందును నన్నునుజూడుమట్లుగన్.

వ. అనిన విని చండాలుఁ డిట్లనియె.

తే. కుక్క మృగములలోనెల్లఁ • గుత్సితంబు
దీనిఁ దిని ధర్మమునకేల • హానిసేయ
నొండుపాయంబు వెదకి కొ • మ్ముజ్జ్వలాత్మ
యనుడు వానికి ముని యిట్టు • లనియె నధిప.

క. విను బ్రహ్మవహ్ని నాకుం
బెనుఁబ్రాపై యుండ నేను • వెఱతునె యెట్లై

నను బోవనీక ప్రాణము
దనువున నిల్పుటయుచూవె ♦ ధర్మం బరయన్.

ఆ. బ్రిదికియున్న నేఁ ద ♦ పంబున విద్యను
బాచికొనఁగ నేర్తుఁ ♦ బాతకంబు
లట్లు లగుట జీవి ♦ తాధారమైన యీ
నంజు డిప్ప డెట్లు ♦ నమల కుడుగ.

చ. అనుటయు నంత్యజుండు నగి
యుక్తవిధం బధనుంబు గాక నె
ట్టన యది ధర్మమే కటక
టా మిముబోంట్లకు నిట్లు సేయఁగాఁ
జనునొకొ యన్న నమ్ముని ప్ర
శస్తుఁ డగస్త్యుఁడు దైత్యమాంసముం
దినఁడె నశించెనే యతని
తేజము పెంపును నంతనుండియున్.

వ. అనవుఁడు వాఁ డిట్లనియె.

క. పరహితము సేయఁ బూనిన
పురుషుఁడు పాపంబు సేయఁ ♦ బొందఁడు కీడుం
బరమముని యగునగస్త్యుఁడు
పరోపకారార్థకృతి న ♦ భవ్యం డగునే.

క. నావుడు మహాత్మ బ్రాహ్మణ
తావిద్యత్త్వాస్పదంబు ♦ దానికిఁగా నే

నీవిధి యొనరించుట పా
పావేశములేదు దీని ♦ కడ్డపడకుమీ.

క. అని మునివల్కిన నంత్యజుఁ
డను మాంసము విడువనోప ♦ కనుటగఁ దలఁపం
జనునె భవదీయ తేజో
ధనహానికిఁ గరుణ పుట్ట ♦ దా యెవ్వరికిన్.

వ. అన వృషు గాధినందనుండు.

తే. కరుణగలవేనిఁ బ్రాణంబు ♦ గాచికొనఁగఁ
దలఁచు నాకు నిమ్మాంస మి ♦ మ్మలఘుచరిత !
యట్టులైన బ్రహ్మచర్యము లే ♦ దన్నృతి మెడలి
వడయువస్తువు సేయఁడు ♦ పాతకంబు.

వ. అనిన విని చండాలుం డిట్లనియె.

క. అతిశయితపుణ్యదీప్తులు
పతిత గ్రహమునిచసరుని ♦ పాలం జేయన్
మతిఁ దలఁపఁ గూడునే వి
శ్రుతగుణ ! యే వెఱతు నింకఁ ♦ జుఱచుఱఁ బల్కన్.

వ. నీవలచినయట్లు సేయు మని సారమేయమాంసం బిచ్చినఁ బుచ్చుకొని దానం బ్రాణంబులు రక్షించుకొని విశ్వామిత్రుండు సనియె. నిందు గింపు తదనంతరంబ లోకంబుల వడ దీఱ నర్షించె నంత హర్షించి యత్తపోధనవర్యుండును దపోవిశేషంబున దోషంబునీఁగికొని మనీషిజనస్తుత్యుం బగునిత్యవ్రతం బున విలసిల్లె నాపత్సమయసమాచారం బిట్టిద యని చెప్పిన

భీష్మునితో భూవల్లభుండు ధర్మసూక్ష్మప్రకారం బింతదురవగాహం బగునే యీయితిహాసం బాకర్ణించుట నాడెందంబు విషాదంబునొందె ననవుడు నతండు ధర్మంబు బహుశాఖాసమన్వితంబై యుండు రాజులకు నెల్లతెఱంగులు నెఱుంగవలయు. విషాదం బేల యనవుడు నజ్జనవిభుండు.



## మృగయుండు—కపోతమిథునము.



క. శరణాగతసంరక్షణ
పరులకు సమకూరు నెట్టి ♦ పాటిఫలము ని
ర్భరకరుణాకర! పరమా
దరమున నెఱిఁగింపు నాకు ♦ దాని తెఱంగున్.

ఆ. అనిన భీష్ముఁడిట్టు ♦ లను ముచుకుందుండు
నాఁగఁ బరఁగు ధరణి ♦ నాయకుండు
దనుజమంత్రిచేత ♦ వినినది యొకకథ
యఖిలపాపహరణ ♦ మాచరించు.

వ. అయ్యితిహాసంబు సెప్పెద దాని నీయడిగినయర్థంబు దెలియ నవహితుండవై యాకర్ణింపుము.

సీ. పాపాత్ముఁడొకబోయ ♦ పక్షుల వధియించి
తినియును బెక్కమ్మి ♦ కొనియు నదియ

బ్రిదుకుగా దానికి ♦ బహుసాధనంబులు
సవరించుకొని మహా ♦ టవిఁ జరింప
నొకనాఁడు పెనువాన ♦ యును గాలియును ముట్టి
సకలజీవులకు నా ♦ శంబువుట్టు
నట్టిదియై కాన ♦ యంతయు జలమయం
బైన బెగ్గిలి యన్న ♦ రాధముండు
తే. వెరవుతో నల్లనల్లన ♦ వెడలి మిఱుత
నొకవవస్పతి జొంపమై ♦ యున్నదానిఁ
జెంది రాతిరి యగుటయు ♦ శిలయ సెజ్జ
గాఁగ శీతార్తుఁడై యుండెఁ ♦ గొరవేంద్రి.
క. అలుబ్ధకుఁ డత్తరువర
మాలోకించి కడుభక్తి ♦ ననియె నిచటిభూ
తాలిం గొలిచెదఁ గరుణా
శీలతఁ ననుఁ గాచుటకు వి ♦ శిష్టవినీతిఁ.

వ. అని యిట్లప్పుడుష్ఠిధ్వంసకుండు శయనంబు ప్రాపించియుండ నమ్మహీరుహంబుకోటరంబున వసియించి యుండునది యొక్క కపోతంబు దనవల్లభ యెటయేని మేఁతకుఁబోయి రాక తడసిన శోకించి.

సీ. ఎచటనున్నదియొక్కో ♦ యింతపొద్దొకచోట
నుండునే ననుఁ బాసి ♦ యుజ్జ్వలాంగి
యేకారణంబున ♦ నేమయ్యెనో వాన
మేపునఁ దెగియెఁగా ♦ నోపునకట !

యమ్మేను లేకున్న ♦ నిమ్మేనికలిమి ని
ర్థకం బధికాను ♦ రాగయుక్త
యగుసతిగుణముల ♦ నైహికాముష్మిక
సుఖసాధనంబులు ♦ సువ్వె పతికి

తే. నేమిసేయుదు మందిరం ♦ బిపుడు పాడు
వాఱుచున్నది యనఁగ న ♦ ప్పలుకులెల్ల
జోయవలలోన నున్నక ♦ పోతి విని మ
నంబు సంతోషపూర మ ♦ గ్నంబు గాఁగ.

క. పతిమదికి నింతయెక్కు_న
యతివగదా పుణ్యవతి ప్రి ♦ యాలాపము లీ
గతి విసఁ గాంచితి జన్మము
కృతకృత్యం బయ్యె నాకు ♦ గెలిచితి జమునిన్.

వ. అని యుల్లంబున నుగ్గడించి పతికిం దన తెఱంగెఱింగిం
చి విధికృతంబునకు వగవంబని లే దని మఱియు నిట్లనియె.

చ. శరణము సొచ్చిసం దగఁబ్రి
సన్నతఁ గైకొని రక్షణంబు సా
దరముగఁ జేయుటత్యధిక
ధర్మముగా బుధకోటిసెప్పు నీ
వరసి మహార్తు వీని శర
ణాగతు నోపినభంగి నాపదం
బొరయక యుండఁ జేయుము ప్రి
భూతపునీతునఁ గొంకువోయెడున్.

క. అని యిట్లేర్పడఁ బలికిన
విని శోకము డిగ్గవిడిచి ♦ విహగము గరుణం
దనజాతి సెప్పి తగ ని
ట్లనియె మనుజభాషణముల ♦ నాలుబ్ధకుతోన్.

క. ఓయన్న! డస్సినాఁడవు
మాయింటికి నతిథివైతి ♦ మసలక నీకుం
జేయవలయు నాతిథ్యం
బేయది భవదీప్సితార్థ ♦ మెఱిఁగింపు తగన్.

చ. అనవుడు నుల్లమెంతయుఁ బ్రి
యంబు వహింపఁగ బక్షివర్య! నీ
తను సకలాంగకంబులుఁ బ్రి
ధూనము లయ్యెఁడుదీనిఁ బాపవే
యనిన విహంగమంబు రయ
మారఁగ నచ్చటిపుల్లలెల్ల ము
క్కునఁగొని తెచ్చి పోగివిడి య
కుంఠితమైన దయాగుణంబునన్.

వ. ఆపాంతపల్లియకు రయంబునం జని పుల్లతలసంగ
తంబైనయింగలంబు.

క. కొని వచ్చి పుల్లపోగువుసఁ
దనుకంగాఁ జేసి నెమ్మి ♦ దఘుక్కొత్తఁగ ని
ట్లను బోయతోడ మే నీ
యనలంబునఁ గాఁచికొనుట ♦ కై రమ్మనఘా!

చ. అనవుడు వాఁడు గువ్వహృద
యంబలరం దనయంగకంబు ల
య్యనలశిఖాకలాపమున
నల్లనయల్లన కాఁచి శీతబా
ధను ముడుగంగఁ జేయఁగఁ బ
దంపడి యాఁకలి పాలఁ దోఁచెఁ దోఁ
చిన నెఱిఁగించె గువ్వకది
నేయ నుపాయము లేనియాత్మలోన్.

వ. వగచి వెలవెలంబాఱి తలంచుకొని వాని కిట్లనియె.

తే. ఖగములకు జీవనం బనఁ ♦ గలదె సంగ్ర
హించి నట్టిది యాఁకలి ♦ కేమియైన
మాకు దొరకొన్నఁ దందము ♦ గాక యైన
నీవు డస్సితి వాతిథ్య ♦ నియతి వలయు.

వ. నాశరీరం బాహారంబుగా నిచ్చెదఁ గొనుము.

క. అనిపలికి యగ్ని వలగొని
తనదేహము దానిలోనఁ ♦ దడయక యుడిసం
గని బోయ విస్మయంబున
మన మూనఁగఁ గొంతసేపు ♦ మాన్పడియుండెన్

వ. పదంపడి.

మ. కలదే యిమ్మెయి పౌరుషంబు జగతిం
గారుణ్యమేపార ని
ష్ఫలుఁ గిట్లిచ్చునె మేను నాదుచరితం

బుల్ సింద్యుం బట్టులై
తలఁపఁ వచ్చిన నింతకీడగునె యే
తత్కూర్రతాఘోరచే
ష్టలు మానంగలవాఁడఁ బక్షి గురుఁడై
సంధించె సద్బోధముఁ.

వ. అని యంతరంగంబున వైరాగ్యంబు నిరంతరం బగుటయు నంత నిలువక.

మ. ఇది యిట్లాలిని బంధులం దొఱఁగి తా
నీయగ్నిలోఁగూలె నో
ప్పిదమై యుండఁగ నిట్టితెంపు వెలయం
బెంపార వైరాగ్యసం
పద పాపంబుల నెల్లఁ దున్మింపఁగ మహా
పర్షానపుణ్యత్వ మొం
దెద నే నిప్పుడ యంచు మానసము శాం
తింబొంద నిర్మోహుఁడై.

క. వలలోననున్న పులుఁగుల
వెలువడఁగా విడిచి వలయు ♦ వెండియుఁ దనకుం
గలపక్షినిహతి సాధన
ములు నచటనె యుండఁ బోయె ♦ బోయ నియతుఁడై.

ఆ. అక్కపోతి నాథుఁ ♦ డగ్నిలోఁబడుటకు
శోకవహ్నిఁ జిత్త ♦ మాకులముగ

నెలుఁగు రాలుపడఁగ ♦ నిట్లని పలవించె
పశుపతిజలతరంగి ♦ తాన్య యగుచు.

క. నాయూఁకలి కోర్వవెపుడు
వేయైనను నేఁ గొనంగ ♦ వెండి యనుభవిం
తాయానపనుటఁ గనుఁగొని
కూయుదు ననుఁ బాసి చనుట ♦ కుం దగ వగునే.

వ. అని వెండియు.

సీ. ఇరుగుజొంపంబుల ♦ నింపారు విరులను
బోలు పైనవాదలక్రే ♦ వలకుఁదాగ్చి
సెలయేఱులందలి ♦ తెలినీటఁ దనువుసాం
పెలసినగిరులతె ♦ ప్పలకుఁ జేర్చి
మావిమ్రోకల నెల ♦ దీవలఁ జెన్నొందు
తోఁటలకడ నలి ♦ తోడఁ జెంది
యలరునెత్తమ్ముల ♦ కలిమిఁ జెల్వగుడిగ్గ
యలతీరభూముల ♦ నల్లఁబొంది

తే. నన్నుముదమునఁ జేరి యా ♦ నందమొందఁ
గేలి సలిపెడు నీదగు ♦ లీల మఱవ
నావశంబె ప్రాణేశ ! ప్రా ♦ ణంబులిపుడ
నిన్నుకూర్చి యేతెంతు నీ ♦ చన్నకడకు.

వ. అట్లుంగాక.

క. ఘనియనుమరణమునఁ దన
మేనువిడిచినట్టికాంత ♦ మేలిపదవికిం

దాను నతండును నరిగి య
నూనస్థిరసుఖము లందు ♦ చుండుట విందుర్.

క. అని పలికి యపుడ యనలము
ఘనముగ దరికొల్పి మడి వి ♦ కాసముఁ బొందం
దనవల్లభుఁ దలఁచుచు వల
గొని లీలం జొచ్చి యతనిఁ ♦ గూడం జనియెన్.

క. స్ఫురితవిమానముమీఁద స
మరతతి వేష్టింప రత్న ♦ మయభూషణసుం
దర దివ్యమూర్తి వెలిఁగెడు
వరునిఁ గలసి పరమసౌఖ్య ♦ వైభవ మెసఁగన్.

తే. లీలఁ బోరిఁబోరి నచ్చర ♦ లేమపిండు
బలసి యభివందనము సేయఁ ♦ బొలిచె నిట్లు
ననినపక్షియుగంబు వ ♦ ర్తనముదోఁచెఁ
బుణ్యావర్తనుఁ డగుట నా ♦ బోయ కపుడు.

వ. తోఁచిన నతండు.

క. ఏనును నిట్లగుదు ననుచు
నూనినకౌతూహలముల ♦ నుల్లము వొదలన్
మే నెల్ల ముండ్లు సింపఁగఁ
గానఁదఱిసి గళితరక్త ♦ కలితాకృతియై.

తే. అరుగుచుండువాఁ డొకచోఁ ద ♦ వానలంబు
గట్టెద్దిగికాననం బెల్ల ♦ ముట్టి మండ

సంప్రమోదితచిత్తుఁడై ♦ చక్కఁజొచ్చి
యొడలు దొఱఁగి దేవత్వంబు ♦ వడసెనధిప.

ఉ. ఈయితిహాస మర్థిమెయి
సజ్జనముల్ వినినంబఠించినం
బాయు నుదాత్తగోహనన
పాతక మైనను భూరిసౌఖ్యముల్
వేయివిధంబులం బొరయు
విస్మృతగన్ శరణార్థిఁదోషితుం
జేయనివాఁడు కల్మషముఁ
జెందు నొకప్పుడుఁ బాయుఁ డేమిటన్.



## గృధ్రజంబుకోపాఖ్యానము.



సీ. గాంగేయుఁ డిట్లనుఁ ♦ గౌంతేయపూర్వజు
నకును నైమిశపట్ట ♦ ణమున నొక్క
బాలుండు మృతుఁడైన ♦ బంధులు ప్రేతభూ
మికిఁ గొనిపోయి య ♦ మేయశోక
వివశాత్ములై పల ♦ వింపఁగా గ్రద్ధ యొ
క్కటివచ్చి మీర లి ♦ క్క భయంబు
దక్కియేడ్చుచునుండఁ ♦ దగదిదెక్రింకెడుఁ
బొద్దు రాక్షసులును ♦ భూతములుఁ బి

తే. శౌచములు వచ్చి తినుటకు ♦ నేచితిరుగు
జననమరణముల్ వింతలె ♦ చన్నశిశువు
తోన యందఱుఁ జనుటకు ♦ బూనియుండు
వారలే పొందు పీనుంగు ♦ వైచి వేగ.

క. తెగిపోయినవా రేడ్చిన
మగుడుదురే వెఱ్ఱులార! ♦ మానుఁడు మీరు
దెగుడురు దడసిన నావుడు
నగునట్టిద కర్జమనుచు ♦ నందఱు భీతిన్.

వ. శవంబు విడిచి పోవంజూచిన నొక్కనక్క బొక్కలో నుండి వెడలి వారలతోడ.

సీ. గ్రద్దమాటలకేల ♦ కడుభీతిఁబొందితి
రక్కటా! బాలుని ♦ నబ్జవదను
నిటువైచి పోవఁగా ♛ట్లాడె నేమ్వఁడు
శోకంబుపోవని ♦ చోటఁ గొంత
ప్రొద్దంతలో విధి ♦ కూరిరుండు గాకున్న
బ్రాణంబు గ్రిమ్మఱ ♦ రాక గల్గు
నో మెఱుంగుదురే యి ♦ నుండుమనస్త్రాదిద్రిఁ
జేరెడు వెఱవక ♦ మీరు నిలువుఁ

తే. డనిన వారును మనమున ♦ నాసపుట్టి
మడిగివచ్చిన గ్రద్ద యి ♦ మ్మందబుద్ధి
యైననక్కమాటలువిన ♦ నగునె వికృత
మమ్యుఁ బీనుఁగు వచ్చునే ♦ యనువులింక.

క. కడుబెట్టిదుండు కాలుఁడు
మిడుకక మిడుకక నపహరించె ♦ మీ రీయాసన్
విడువుఁడు బాలునిసుగతికిఁ
బడయుఁడు దానాదులైన ♦ బహుధర్మములన్.

వ. అనిపలికిన నాగృధ్రంబు వచనంబు లాక్షేపించి య
జ్జంబుకంబు వారలనుద్దేశించి.

క. క్రూరమతి గృధ్ర మిట్టికు
మారకునిం జూచి-చూచి ♦ మసలకపోనన్
మీ రెట్లోర్చెదరో క
న్నీ రెటు మముఁబోఁటులకును ♦ నిలువకొలికెడున్.

క. దయమాలిపోవ నేటికిఁ
బ్రయత్నమునఁ బొదువ దైవ ♦ బలమున మీకుం
బ్రియ మెసఁగ బ్రదుకుబ్రమకం
డయినను మఱి పోవరాదె ♦ యనిచెప్పుటయున్.

వ. గృధ్రంబిట్లనియె.

ఆ. ఏను బుట్టి వేయు ♦ నిన్నూఱు మున్నూఱుఁ
గలవు వత్సరములు ♦ గాన నెందు
బాలు యౌవనస్థుఁ ♦ బ్రౌఢుని వృద్ధునిఁ
జచ్చిపోయి మగిడి ♦ వచ్చువాని.

క. ఒకటి గలదు వత్తురు వే
లోకగర్భంబునకు మృతులు ♦ యుక్తినిజమైన

క్కకు నేటిబుద్ధి పిన్నఁగు
నకుఁ బ్రిదుకెటుగలుగు నిట్టి ♦ నవ్వులు గలవే.

సీ. అనవుడు నెర వెక్కి ♦ యాబిడ్డ వైచి పో
యెడువారలకు నడ్డ ♦ పడుచు నక్క
వినుఁడు రాఘవుఁడు నే ♦ ర్పున బ్రిదికింపఁడే
మృతుఁడైనభూసుర ♦ సుతుని మగుడ
సృంజయుకొడుకు న ♦ చ్చినారదుఁడు ప్రిభా
వంబునఁ గ్రిమ్మఱ ♦ వానిఁ దేఁడె
యట్టుల యొకసిద్ధుఁ ♦ డమరుండు మీయెడ్డ
లాలించి దయ బాలు ♦ నసువు లొసఁగ

ఆ. నేని మేలు గాదె ♦ యిది యేల పోయెద
రనిన వారు మగిడి ♦ యరుగుడెంచి
శిశువుశవముచుట్టుఁ ♦ జేరి పెల్లేడ్చిరి
పనవిపనవి యంత ♦ నినుఁడు గ్రుంకె.

వ. ఆగృధ్రింబును జంబుకంబును నాఁకలిచేత వందురు చుండిన తానతాన బాలశవంబు నాహారంబు గొనుటకై యివ్విధంబునం దమతమపల్కునేర్పునం గ్రమ్మఱించెఁ బ్రొద్దుగ్రుంకినం దా నచ్చోట నిలువనేరదు గావున గ్రిద్ద యటమున్న వారు వోవుటకై యప్పటితెఱంగుమాటలాడె రాత్రియైనం దనకు మేలుగావున నక్క వారలు దడయుటకుం దగినచందంబునం జెప్పె నది వాని తెఱంగు పేరితవనవిహారవిరతుం డగు శంకరుండు కరుణారసపూరనశంకరుండగుటనప్పుడు.

ఆ. అట్లు పసవి మేమ్ము ♦ సజ్జనంబులకుఁ బ్రి
త్యక్షమై వరంబు ♦ లడుగుఁ డనిన
సంప్రమోదభక్తి ♦ సంభ్రమభరితు లై
చక్కనవనిఁ జాఁగి ♦ మ్రొక్కి వారు.

క. బాలమరణశోకంబుఁ
దేలక యుండంగఁ గావు ♦ దేవోత్తమ! నీ
వాలించిన బ్రదికితిమి ద
యాళుహృదయ! పార్వతీప్రి ♦ యా! చంద్రధరా.

వ. అని యనేకవిధంబుల వేఁడుటయు శివుం డాశిశువు ప్రాణంబు లొసంగి వీఁడు శతాయుస్సంపన్నుం డగుఁగాఁ డని యానతిచ్చి యాగృధ్రజంబుకంబులకు నాఁకలి యెన్నం డును లేక యుండం బ్రసాదించి యంతర్హితుం డయ్యె సంతోషంబున నంతరంగంబులు సంగంబులుం బొదల సజ్జనంబులు బాలునెత్తికొని పలుమఱుం జూచుచుఁ గౌఁగిలించుచుం జనిరి గృధ్రంబులు జంబుకంబును ముదంబునం బొంగుచుఁ బోయి తమతమకులంబులలోఁ బ్రభూతంబులై ప్రవర్తిల్లె నార్తజనబాష్పప్రమార్జనంబు ప్రభువులకుం గర్తవ్యం బగుటకును నిజకార్యార్థు లగుకపటులనేర్పుమాటల తెఱువులెఱింగికొనుటకును నుదాహరణం బైనయీగృధ్రజంబుకోపాఖ్యానంబు.

క. వినినఁ బఠించినఁ వ్రాసినఁ
గొనియాడిన దురితపీడ ♦ కుం దొలఁగి నరుం

డనుపమధర్మములకు భా
జన మగు నాయుఃప్రవృద్ధి ♦ సంపద నొందున్.



## పవనశాల్మలీతరు సంవాదము.



సీ. అని వినతుం డగు ♦ నాధర్మసుతునకు
ముదమునఁ జెప్పి భీ ♦ ష్ముండు మఱియు
నిట్లనుఁ దగ నొక్క ♦ యితిహాస మధిప! యా
కర్ణింపు హిమవన్న ♦ గంబునందుఁ
గలదొక్కబూరుగు ♦ గడుఁబెద్దకాలంబు
ముదురు శాఖాశోభి ♦ మూలదృఢము
నారదముని యొక్క ♦ నాఁడ త్తరువుపొంతఁ
జని చని పేడ్క ని ♦ ట్లనియె నెమ్మి

తే. బూరువా! యింతపఱపును ♦ బొడవుఁ గల్గి
నీవు మృగపక్షిసంశ్రయ ♦ ణీయ మగుచు
నునికి గని ప్రీతి నడిగెద ♦ ననిలుచేతఁ
బహు మహీజంబులెల్ల నీ ♦ పడమి యెట్లు.

క. పవనునకును నీకును బాం
ధవము గలదొ యతఁడు నిన్ను ♦ దయ రక్షింపన్
సవినయవృత్తిని బ్రదికితొ
చెవులకు నిం పెసఁగ నిజము ♦ సెప్పుము నాకున్.

క. అనిన విని బూరు విట్లను
ననిలునిబల మస్మదీయ ♦ మైనబలముతో
నెనగా దేర్పడ విను పదు
నెనిమిది యగునంశేమునకు ♦ నెనయ దరయఁగన్

వ. అని పలుకుటయు నమ్మునీంద్రుండు.

ఆ. అమ్మచెల్ల యిట్టు ♦ లనకుము గొండలు
లోనుగాఁగఁ బవను ♦ చే నపాస్త
మహిమము లగు టెఱుఁగ ♦ మా భూతములచేష్టి
తములు వాయువశగ ♦ తములు గావె.

క. అనుటయుఁ బెలుచనియెలుఁగున
ఘనమూల ప్రబలశాఖి ♦ కాదుర్జయు న
న్నును దాఁకిన నతనిప్రభం
జనుఁ డనునామంబునకు న ♦ సత్యత వచ్చున్.

వ. అని గర్వించి యాడిన శాల్మలిం జూచిసురమునిప్ర
వరుండు.

చ. మఱవకయుండు నీబిరుదు
మాటలు నీవిటులంట మారుతుం
డెఱిఁగెడు నెట్లు నంచు వెస
నేగి సమస్తముఁజెప్ప నాతఁడే
త్తెఱఁ జనుదెంచి నీవఁట క
డిందిమగండవు నిన్నుఁదాఁకినం

జెఱు తలె పేరు బూరుగ! శ
శించితి గాకిటఁ బల్కు లేటికిన్.

మ. అని కోపంబునఁ బల్క నప్పవనుతో
నాభూరుహం బింత పె
ల్చన నీవాడెద వంతతక్కువనె బే
లా! లోకసామాన్యవృ
క్షనికాయంబును నన్ను నొక్కటిగ ని
చ్చంజూచితే యన్న న
ల్లన నవ్వొప్పఁగ నాసమీరణుఁడు హే
లాస్ఫూర్తుఁడై యిట్లనున్.

క. ఒకనాఁ డజుండు నీనీ
డను డబ్బాటరుగు దెంచు • టయు నమ్మేలా
త్మకు ద్రేఁగై మన్నించిన
మెకమెకపడి తిట్ల పలుకు • మిా తగ రేపున్.

వ. అనిపలికిన బలు మొగంబుతోడం బోయిన నబ్బూరుగు
మనంబునం దలంకి.

చ. మనుగడ దప్పనొక్కొ ముని
మాటలు గైకొననైతి నాబలం
బన నదియెంత యుగ్రత మ
హాబలురాకకు నోర్వఁజాలనా
తని నొకభంగి గెల్తునని
తాఁ దలపోసి హరించె నాకులం

గొనలును జొంపముల్ నిడుద
కొమ్మలు రేయగుతుం గ్రమంబునన్.

వ. అట్లు తన్నుం దానవిఱుచుకొని యున్నంతవేగుటయు.

చ. ప్రతినకు నీడుగా భయద
భంగిఁ బ్రభంజనుఁడేగుదెంచి యీ
క్షితిరుహముం గనుంగొని యి
సీ! యిదినాపని నీవచేసి తి
మ్మతి నిఁక సంతసింపు మిటు
మన్ననఁ బొందుము నీదుబాంధవ
ప్రతతికి నిర్విధంబు నదు
పాయము మే లెఱింగింపు పెంపునన్.

వ. అని యుల్లసంబాడి సముల్లసద్గతి నాసదాగతి సని యె. నట్లు శాల్మలి పవనుచేత భంగంబునొంది వగంగుండెం బ్రబలునితోడ దుర్బలుండు దొడరి మత్సరగ్రస్తుం డయిన స పాస్తవిభవుం డగు.

అని భీష్ముఁడు యుధిష్ఠిరునితోఁ బవనశాల్మలీసంవా దంబను నీపుణ్యాఖ్యానంబు సెప్పె.



నాడీజంఘుని చరిత్రము.



చ. విను మొకబ్రాహ్మణుండు కుల
వృత్తము లెల్లఁదొఱంగి బోయదా

ని నొకత నాలిఁ జేసికొని
నెమ్మిఁ గిరాతులఁగూడి వేఁటకుం
జనుఁ దిను మాంస మద్దరిత
సక్తుఁడు భోగపరుండు గావునన్
ధనము ఘటింపఁగాఁ దగు వి
ధంబని చూచి వణిగ్జనంబుతోన్.

వ. చెలిమి సేసి కొందఱు గోమట్లు బేహారంబు వెంట దేశాంతరంబునకుం జనఁ దానును వారితోడం గూడి పోవం బోవ గిరిగహనదుర్గమస్థలంబున నొక్కవనగజంబు.

ఆ. సాతులోని కుటికి ♦ జనముల నున్మద
లీల నేలఁ బెట్టి ♦ కాలఁ జమరఁ
జొచ్చుటయును భీతి ♦ విచ్చి నల్దిక్కులఁ
బఱచి రెల్లవారుఁ ♦ బటురయమున.

క. ఆయనయుఁ గాందిసీకుం
డై యుత్తరదిక్కు వాఱె ♦ నతిదూరముగా
నాయెడ నొకమార్గము గని
పోయెను దానట్ల పోవఁ ♦ బోవం గెలనన్.

తే. పొదలతఱచున జొంపమై ♦ పొడవుఁ బఱపుఁ
గలిగి వటుశ్రీవఁదనమున ♦ జెలువు మిగిలి
యున్న వటభూరుహముఁ గని ♦ యుల్లమచట
నిలువఁగోరిన నామాశ్రిని ♦ నీడఁ జేరి.

క. వనలతలకుసుమగంధము
గొని సుడివడి గొప్ప డస్సి ♦ గొండొకదెర్పం
దనుపారుపచటఁ గూర్చుం
డె నతం డట్లుండ నచ్చ ♦ టికి లలితగతిన్.

వ. ఒక్క మహాబకంబు వచ్చె నది పద్మభవునకుం బ్రసాద పాత్రం బగుమ నాళీజంఘుండను రాజధర్ముండను ననువేల్పం బరఁగునాకొక్కరకు నమ్మర్త్తి నివాసం బైయుండు నప్పక్షి యక్లేతెంచి యవ్విప్రునిం గాంచి ప్రియంబు దలకొను చూడ్కి నాదరించి.

క. ఎందుండి యేమిపనికై
యెందుల కేగెదవు భూసు ♦ రేశ్వర ! ప్రీతిం
బొందితి నినుఁ గని తగియెడు
విందవయితి నాకు నీదు ♦ విధముం జెపుమా.

వ. అని యడిగిన నతం డేను మధ్యదేశీయుండ గౌతముం డనునొక్కమహనీయచరిత్రుని పుత్త్రుండ నాలస్యంబున వేదాధ్యయనాదివిప్రకర్మవిరహితుండ నయి కామలోలత్వంబున బోయత యిల్లాలుగా బోయలం గలసియుండి నేదతికంబునకు నలసి బేహారులవెంట నొకసాతుం గూడి పరదేశంబున కరుగు చోట గిరిగహనదుర్గమప్రదేశంబున.

క. వనకరి యొక్కటి యూసా
తునకుఁ గవిసి వసచయంబుఁ ♦ ద్రుంపఁగడఁగుడున్

విను మెల్లవారునుం గను
కని బఱచిరి భీతి నేను ♦ గానన భూమిన్.

ఆ. పఱచి దిక్కు దప్పి ♦ భాగ్యంబుకల్మి నీ
దైననిలయమునకు ♦ నరుగుదేరఁ
గంటి నని న మేలు ♦ గాక నీదారిద్ర్య
మపనయింతుఁజింత ♦ నపనయింపు.

వ. అంతకు నియ్యాతిథ్యంబు గొనుమని రుచిమంతంబు లగు మందాకినీమీనంబులు సుపక్వంబులు దెచ్చి తృప్తియగునట్లుగా నతనికి నొసంగి రాత్రియగుటయుం బల్లవపుష్ప సాంద్రంబగుశయనంబు గల్పించి యబ్బకపతి యద్ధరణీసురునితో సముచితసల్లాపంబుల సుఖనిద్రచేసి యారాత్రి గడపి వేగుటయు నవ్విప్రునాలోకించి.

క. వినుమిత్త్రింతును రజతముఁ
గనకము బుద్ధియును నాల్గు ♦ కారణములు మ
ర్త్యునిదారిద్ర్యము వాయుట
కని దేవగురుండు సెప్పె ♦ నస్నీటిలోనన్.

క. మిత్రుండెక్కుడు కశ్యప
పుత్రుఁడ నగునేను నీకు ♦ భూసురవర! స
న్మైత్రి యనుష్ఠించెద నట
పాత్రముగా నుండెదే య ♦ పారశ్రీకిన్.

తే. నాసఖుండువిరూపాక్షు ♦ నామధేయుఁ
డతని పురముమధువ్రజ ♦ మది యు మూఁడు

యోజనములిచ్చుటకె దాని ◆ యున్న తెరువు
పట్టి వేచని యాదైత్య ◆ భర్తఁ గనుము.

క. కాంచి యతనితో నేఁ బు
త్తెంచితి నని చెప్ప మతఁ ◆ డతిప్రీతుండై
కాంచనములు రత్నంబులు
నంచితుఁగాఁ జేసి యిచ్చు ◆ నప్పుడ నీకున్.

క. అని యప్పురిదెస సెప్పినఁ
జని యాతం డతనిఁ గాంచి ◆ సముచితభంగిన్
వినిపించె రాజధర్మున
కనుగల మగుసఖుఁడ ననియు ◆ నతనిపనుపునన్.

తే. అరుగుదెంచితి ననియు ధ ◆ నార్థి ననియు
నిట్లు వినిపించుటయు రాక్ష ◆ సేశ్వరుండు
దేరికొనఁజూచి యాత్మ ని ◆ ష్ఠుఁ డధముఁ
డగుట దోఁచుచు నున్నది ◆ యడుగవలయు.

వ. అని తలంచి.

క. కులమును విద్యయు వృత్తముఁ
గలరూపెఱిఁగింపుమనిన ◆ గలఁగక తన్నుం
దెలియంగఁ జెప్పెవిప్రుం
డలఘుం డగునసురపతియు ◆ నవికృతుఁడగుచున్.

క. ఇతఁడెట్టిఁడైన నేమగు
నతనికి సఖుఁడట్టె బకమ ◆ హాత్తరసఖ్యం

బితనిం బాగ్రిముఁ జేయదె
యితనికిఁ దృప్తియగునట్లు ♦ లిత్తుధనంబుల్.

అని నిశ్చయించి యతనికి నాహారసంబారంబులు స మీచీనంబులుగా నిర్వర్తింపఁదగువారి నియోగించి మఱునాఁడు కార్తికపౌర్ణమాసియైన భూసురసహస్రంబులు దనగృహంబునం బసిండిపళ్లెరంబుల భోజనంబులు సేయను బహుళదక్షిణలు పరిగ్రహింపనుం గలనైమిత్తికక్రియానుష్ఠానంబులు గలిగిన నమ్మహాజనంబులలోఁ గలపి యత్యంతాదరంబున.

క. మహనీయబహుళపూజా
సహితంబుగ భోజనంబు ♦ సంప్రీతిగ న
మ్మహితాత్ముఁడువడ సెను దు
ర్వహభారము గాఁగఁ గనక ♦ రాశియు మఱులున్..

చ. కుడిచినపళ్లెరంబును న
　　కుంఠితహర్షముతోడనిచ్చినం
గిడు ముద మంద యెత్తికొని
　　గాఢభరంబున నోర్చి మోఁపగా
మెడయును మూఁపు వీఁపులును
　　మిక్కిలినొవ్వనఁగొంకుపోవ నె
క్కుడువెస నేగుదెంచెఁ గని
　　కొక్కెర సమ్మదమంద మత్తికిన్

తే. అట్లు సంతోషమునఁ దేలి ♦ యతనిడప్పి
వోవ బకవల్లభుఁడు పక్ష ♦ పుటయుగమున

నల్ల పీచి యాహార స ♦ మర్పణంబు
సేసి నిసి యైన సుఖనిద్ర ♦ సేయుచుండ.

వ. ఆదుర్బ్రాహ్మణుండు దనకు రేపటిపయనంబునకు నాహారంబు చింతించి యిమ్మహాబకంబుశరీరంబు గ్రొవ్వియున్నది దీనియందు మాంసంబు సాలంగల దిది యేమతి నిద్రవోయెడు నిప్పుడుసావనడిచి చెండుకొని పోయెదంగాక యని పాపనిశ్చయుండై చీర సక్కం గట్టికొని యొక్కకాష్టంబు గర యుగంబునం జక్కనమర్చికొని.

క. అందంద మెడయుఁ దలయు న
మందాటోపమునఁ బెక్కు ♦ మాఱు లడిచి చా
వుం దెలియఁజూచి యలరెడు
డెందముతో నీఁక లన్ని ♦ టిని వెస నులిచెదర౯.

తే. ఉలిచి బొండువు వ్రిచ్చి మే ♦ నురివి నంజు
డంతయును బుచ్చి పొదుకగా ♦ నమరఁ గట్టి
కొనుచు వేగుబోఁ కగుటయు ♦ జనియె నట్టి
సమయమున మేలుకని దనుజ ♦ ప్రభుండు.

క. పొలవలచె నేమికీడ్డాకొ
కలిగెను నని తలఁచి మనసు ♦ గలఁగఁగఁ దనవా
రలతోడ నుగ్గడించుచుఁ
జలియించుచునుండఁబొద్దు ♦ జామెక్కుటయు౯.

వ. రాజధర్మునిం దలంచి.

ఉ. నిచ్చలువచ్చు రేపకడ
నెయ్యమెలర్పఁగ మత్సఖుండు నేఁ

డిచ్చటి కేలరాఁడు గుణ
హీనత విప్రునియందుఁగల్మి నా
యిచ్చఁ దలంచితిం దులువ
యేమి దలంచెనో యక్కటా! మదిం
బొచ్చెములేదు నమ్మ బక
పుంగవుఁ డెట్లగునొక్కొ దైవమా!

క. అని దూర వగచి యారయఁ
బనిచెం బనిగఱసి భటుల ♦ బలునుర వారుం
జని బకముడొక్క యేర్పడఁ
గని యతనికిఁ జెప్పి పుచ్చి ♦ కడువేగమునన్.

వ. అవ్విప్రునిచొప్పు వట్టి

చ. పరిమెయిఁ బోజె వానిఁ గని
పట్టి వడింబెడకేలుగట్టి తె
చ్చి రసురభర్త సూచి యిటు
సేరఁగఁదేవల దీకృతఘ్నునిం
బొరిగొని వే తినుం డనినఁ
బోకడ మాలినవారమయ్య యి
ద్దురిత శరీరముందినఁగ
దోషము మాకని వారలొల్లమిన్.

వ. అతండు.

క. తినుఁడు తినకుండుఁ డేమై
నను జేయుఁడు వీని నేల ♦ నాముందటికిం

గొనివచ్చితి రని పలికిన
దనుజులు పురివెడలఁ దెచ్చి ♦ తద్గాత్రంబుల్.

క. నెడకోఁత నెత్తు రొలుకం
బడఁద్రోచిన వచ్చి కుక్క ♦ పదుపు వెనుకరుల్
జడిసెఁ గబళింప నొల్లక
కడుపులు నకనకపడంగఁ ♦ గౌరవముఖ్యా.

వ. అని చెప్పి భీష్ముండు.

క. విను మది యట్టిద కుక్కలుఁ
దినఁగా రోయుం గృతఘ్ను ♦ దేహము మాంసం
బని చెప్ప నాగమంబులు
మనుజేశ్వర! తెల్లమయ్యె ♦ మనకిచ్చోటన్.

వ. అని పలికి వెండియు నిట్లనియె.

క. పురపురఁ బొక్కుచు బకపని
కరంక మటఁ దేరఁ బనిచి ♦ గారవమున నె
య్యురుఁ దాను నగ్ని యిచ్చి య
సురపతి యున్నంత వచ్చె ♦ సురపతి నెమ్మిన్.

క. కని యతఁడు సంభ్రమంబును
వినయంబును బెరయ గార ♦ వించి యడిగె నా
తని రాజధర్మ నీవే
యని దైన్యము దోఁప నగచి ♦ యశ్రులు దొరఁగన్.

వ. అట్లడిగిన నమరవిభుండు నీసఖుండు చతుర్ముఖునకు సఖుండగుట యెఱుంగవే వానికి వగవనేల యవ్వారిజాసనుఁడు దనపాలికి ననుదినంబు వాఁడు వచ్చుటం గోరుచుండుంగావున.

క. పలుమాఱును రామిక ను
　త్తలపడియెను దాన నిట్టి ♦ దశ నతఁడొందెం
　జెలి యగుట నితనిడొక్కఁడు
　వలఘువిధిఁ వహ్ని యిచ్చి ♦ తది మేలకదా.

వ. అట్లగ్నిసంస్కారంబు సేసి నీవు వచ్చినయనంతరంబ తచ్చితాసమీపంబున.

క. కను నర్మిలిఁ గోపుంజను
　గునుపఁ దొడఁగె నొక్కసురభి ♦ గుఱుపా ల్బైరయం
　బనువత్సవక్త్రఫేనము
　సుడిగాలిం దూలిపడియె ♦ సాదిపై ననఘా.

వ. దానం జేసి యన్నాడిజంఘుండు సంజీవితుండయి యొప్పటియట్లయొప్పునాకారంబుతో లదుగు దెంచుచున్న వాఁడిట్లగుటకుంగారణం బద్దేవునిచిత్తంబు మహానుభావంబు.

క. అని చెప్పె నంత బకపతి
　సనుదెంచెను దనుజపతికి ♦ సమ్మదమెసఁగన్
　మునువాసవుఁ డజువాక్యము
　నన పాశనిబద్ధుఁజేసి ♦ నాఁ డవ్విపుని.

క. ఆనాడిజంఘుండును
　దాని నెఱిఁగి భూసురునకుఁ ♦ దనకతమున న
　ద్దీనదశ యగుట కోర్వక
　వానివిమువు గోరి వేఁడె ♦ వరముగ విందు్రిన్.

చ. అతఁడును దివ్యబోధమున
నాసమయంబున బ్రహ్మసత్కృపా
న్వితుఁడగు శేర్పడం గని వి
నీతతముండగు రాజధర్మవాం
ఛిత యొసరించె విప్రునకుఁ
జేర్చిరి తెచ్చినవారు లద్ధన
ప్రతతియు దైత్యనాయకుఁడు
వంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్.

వ. అవ్విప్రుండు ధనసంచయంబు మోచికొని మరలి మరలి చూచుచు సంభ్రమంబునం బోయెఁ దదనంతరంబ.

క. సురపతియుఁ ద్రివిష్టపమున
కరిగె బకాధీశుఁడును ని ♦ కాలయమునకున్
గరిమంబు మెఱయఁ జనియెం
బరితుష్టుండగుచు దైత్య ♦ పాలుం డనుచున్.

క. అని చెప్పి తాత యిట్లను
మనుమనితో నాదరమున ♦ మఱియును బ్రహ్మ
ఘ్నునకును నిష్కృతి గలుగును
వినుము కృతఘ్నునకు లేదు ♦ విమలచరిత్రా.

క. అరయ మిత్రద్రోహము
దారుణ మగుపాతకము గృ ♦ తఘ్నతకంటెన్
వైరముగొని విడువవలయు
నా చెండు తెఱఁగులవారి. ♦ నాప్తులనైనన్.

క. మిత్త్రిండై హీకములు నా
ముత్త్రికములు నైనభద్రి ♦ ములు దలకొలువున్
మిత్త్రిధనంబులలోనను
మిత్త్రిడ యెక్కుడనుమాట ♦ మెత్తురు ప్రాజ్ఞుల్.
క. ఉత్తమకులజుఁడు సుగుణా
యత్తుఁడు సుస్నేహమతియు ♦ నగుమిత్త్రినకుం
జిత్తమెలర్చు తెఱంగునఁ
బొత్తున మనవలయు శుభముఁ ♦ బొందవలసినన్.



చిరకారియను మునికుమారుని చరిత్రము.



క. అతఁడు చిరకాలసువిచా
రితంబుగాఁ జేసి యాచ ♦ రించుం గురుభూ
పతివర్య యొద్దియును నది
గతముగఁ జిరకారినామ ♦ కంబునఁ బరగున్.
సీ. విను మొక్క కారణం ♦ బున ముని పత్నిపైఁ
 గోపించిచంప న ♦ క్కొడుకుఁ బనిచి
యెటయేని వెడలి పో ♦ వుటయును బనులెల్లఁ
 జిరవిచారముతోడఁ ♦ జేయుఁగాన
నచ్చిరకారి యి ♦ ట్లనివిచారించె జ
 నకుపంపు సేఁత మా ♦ నంగరాదు
తల్లిఁజంపుటయును ♦ దగదు తండ్రితలంపు
 దప్పింతుఁగాకని ♦ తలఁతునేని

తే. గల్మషం బంతఱి దాఁచి స ♦ త్కర్మవిధులు
మాతృరక్ష గర్తవ్య మె ♦ మ్మాడ్కినైనఁ
బుత్రిభావ మస్వాతంత్ర్యి ♦ మునకు నెలవు
పాపమడఁగింప నెవ్వల ♦ నోపునొక్కొ.

క. జననీవధంబు సేసిన
ననుమానమె నరక మగుట ♦ యని యడిగితిఁబో
జనకానమాన మొనరిం
చినవానికి నరకమున వ ♦ సింపఁగి వలదే.

తే. తల్లి ధాత్రిక బీజంబు ♦ తండ్రి వెట్టు
వంశధరణార్థముగ నిది ♦ వారిభంగి
యేను బొత్తులవాఁడ న ♦ య్యిరువురకును
వీరలం దిప్పు డెవ్వరి ♦ విడుచువాఁడ.

వ. అని విచారించి తలంచుకొని,

క. జనకుఁడు యేమైనె జన్మిం
చినవాఁడను జనకుపంపు ♦ సేసినఁబాయు
దనయునిపాపము లనియును
వినియుంటుదుఁ దలఁపులింక ♦ వేయును నేలా.

క జనకుఁడు దపమును ధర్మం
బును విద్యయుఁ బరమదైవ ♦ మును గావున నా
తనికిఁ బ్రియం బగుపని సే
సిల దేవతలెల్లఁ బ్రీతిఁ ♦ జెందుట గలున్.

వ. ఇట్లు వితర్కించియుఁ దల్లి తెరంగుఁ దలంచి.

చ. కరచరణాదిసంఘటిత

కాయముసంజననంబు వహ్నిపు

ష్పరసికిఁబోలె దల్లిదెస

నైందిగాదొకొ యట్లుఁగాక దు

ర్భర, మగుగర్భఖేదము బ

ట్టికనై నిజదేహచింతనై

భరమొకయింత లేక పసు

పాటులు సక్కట యెక్కుడింతకున్.

ఆ. వచ్చిపోయిచూచు ♦ వాఁడుగాకిపుడలఁ

బడిన తల్లిఁబోలెఁ ♦ బట్టిఁబోడఁ

డంచుఁ జెప్పె నిట్లు ♦ ధర్మశాస్త్రంబులు

నంబ గౌరవమున ♦ నధిక యగుట.

ఆ. బాలుఁడైన గొడుకు ♦ ప్రౌఢుఁడైననువృద్ధుఁ

డైననొక్కవిధమ ♦ యర్మిలియును

గరయ భరము తల్లి ♦ కాపదార్థంబు జ

గంబుకలిమి కెల్లఁ ♦ గారణంబు.

ఆ. క్షుదజంతువులకు ♦ గురులకు నెమ్మెయిఁ

దలఁప నొక్క హాప ♦ తల్లివలయు

నూఱడిల్లగలదె ♦ యొండుచోటులను వ

స్తుపు నివాసమైన ♦ చోటుఁగాక.

క. అప్పుడ యసమర్థుం డగు,

నప్పుడ గుణిఁ యగు పాన్న ♦ నైతోఁచు జగం

బప్పుడ మాతృవియోగం,
బెప్పుడువాటిల్లె నపుడ ♦ యెంతయుఁదూలున్.

క. కలవాఁడు లేనివాఁడు న,
బలుఁ డబలుఁడు మూఢబుద్ధి ♦ ప్రౌఢుండనఁగా
వలదెవ్వరికైన జనని
కలిమియ యత్యంతసౌఖ్య ♦ కరమై యుండున్.

తే. ఇట్టిజనని వధించుట ♦ యెల్లభంగి
నధికపాపపయోరాశి ♦ యందు ముంచు
దీని నెఱుఁగండె పసులవాఁ ♦ డైన వధకు
నేల తెంపు వాటిలుఁ జేతు ♦ లెట్టులాడు.

వ. అని యిట్లు పెక్కుభంగుల నూహించుచుఁ జిర
కారియగుట నతండు శీఘ్రకారిగాకయుండం దడవెంతయేని
యుం గలిగె నంతకుం దదీయజనకుండు.

క. వెడపనికి నాలిఁ జంపం
గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ ♦ గ్రూరత్వమునం
గడవంబడునొక్కొ పని యని
కడువెసఁ జనుదెంచె నశ్రు ♦ కణములు దొరఁగన్.

వ. అట్లు సనుదెంచునప్పుడు.

క. చిరకారి యెట్లునుం దన
చిరకారితఁ జూపుఁగాక ♦ శీఘ్రపుఁజేతల్
గురటిల్లఁ జేయునే నను
వెరవరి వాఁ డిట్టిపనికి ♦ వేగిరపడునే.

వ. అని పుత్త్రు నుద్దేశించి.

చ. చిరముగ గర్భవాసమునఁ
    జెందితిపుత్ర ! చిరంబుగాఁగ ని ।
స్సరసెఁ గదయ్య తల్లి యన
    యంబును నేఁ బనుపంగఁ బూనియుం
జిరమగునట్లు లిత్తెఱఁగు
    సేఁతఁదలంచితియేని సత్కృపా
పర చిరకారి నాఁ బరఁగు
    భాసితనామము సార్థకంబగుఁన్.

ఆ. నాకు నాతపంబు ♦ సకు నిందరాకుండ
మరితభయమునిన్నుఁ ♦ బొరయకుండ
నెమ్మిఁ జేసి తన్న ! ♦ నీచిరకారిత
సకలభూతములును ♦ సంస్తుతింప.

వ. అనుచుం జనుదెంచి నివాసంబు ప్రవేశించినం గని చిరకారి నిజకరంబున నున్నవధసాధనంబు డిగ్గ విడిచి యగ్గౌతమవంశవర్యుచరణంబులు శిరంబు మోవం బ్రణామంబు సేసెం బత్నియుం జాఁగిలి మ్రొక్కె నయ్యిరువుర నెత్తి శోకబాష్పంబులానందాశ్రువులుగా నమ్మునివరుండుదనయుని గాఢాలింగనంబును మూర్ధఘ్రాణంబునుం జేసి దీవనలం బొగడ్తల నభినందించి దానును వారును సుఖాసీనుఁడై యుండి యిట్లనియె.

క. కార్యవిచారము చిరముగ
    ధైర్యముతో నడవవలయుఁ ♦ దత్క్రియలం

కార్యా కార్యము [illegible]
[illegible]ర్యంబు చేయుదురు [illegible] ♦ యంబుదీ ముగిన్.

సీ. అని [illegible]ంచి [illegible] చిక్కాంచిర [illegible]ంబు సకల
[illegible] కొంచి [illegible].

౩. మిత్రత్వము శత్రుత్వముం

బాల్యము [illegible] పాత్రత్వము [illegible] ♦ [illegible]
[illegible]
[illegible]ముగ [illegible] ♦ [illegible].

౩. [illegible] గురువంశోత్తమ !

[illegible] ♦ [illegible]యము [illegible]
[illegible]
[illegible] ♦ [illegible].

౪. [illegible]

[illegible] నావహించుఁ ♦ [illegible]
[illegible]! చింభావితశు
[illegible] ♦ [illegible].

ప్రథమ భాగము.

సంపూర్ణము.

# ఆంధ్ర ప్రచారిణీ గ్రంథనిలయము.

## రాజమహేంద్రవరము.

## (1911.)

నవలలు:— నవరసభరితములగు నవలలు, పుణ్యచరిత్రములు, పురాణములు, మచ్చునైన బొమ్మలతో, ముద్దులొలుకు క్యాలికో బైండుతో 20 ఫారములకుఁ దక్కువగాకుండ, రెండుమాసములకొక్కటిగా వెలువడుచుండును.

### నిబంధనలు.

1. ఇందుఁ జందాదారుగాఁ జేరువారు ప్రవేశరుసుము క్రింద రు 0-8-0 లు ముందుగా చెల్లింపవలయును.

2. ఇందు రెండేసిమాసముల కొక్కటిగ వెలువడుచుండు క్యాలికో బైండుగల ప్రతిగ్రంథమును రు 1-0-0 వెలకుఁ జందాదారులకుఁబంపుచుందుము.

3. గ్రంథములఁ బంపుటకగు పోస్టేజి మొదలగు ఖర్చులన్నియును జందాదారులే భరింపవలయును.

4. చందాదారులగువారు వెనుకటి గ్రంథములన్నియ్యును గొనవలయునను నియమములేదు, కాని వారుకోరినచో వెనుకటి పుస్తకములు కూడఁ జందాదారుల వెలకే పంపుచుందుము. క్రొత్తగ వెలువడుచుండు గ్రంథములు మాత్రము చందాదారులు తప్పక పుచ్చుకొనుచుండవలెను.

5. ఇందుఁ బ్రకటింపఁబడు ననుబంధములు చందాదారులు తప్పక పుచ్చుకొనవలయునను నియమములేదు, కోరినవారికే పంపుచుందుము.

6. సంవత్సరముచందా-అనగా ముందుప్రకటింపఁబడు ఆఱుపుస్తకములకు రు 7-2-0 లు, ముందుగఁబంపువారికి ఆఱుపుస్తకములవలెను ప్రతిపుస్తకమును రిజిష్టరు బుక్కుపోస్టుగా పంపుచుందుము. అట్లుపంపినవారికి ప్రతిపుస్తకమునకు చెల్లింపవలసిన మనిఆర్డరు కమిషను 0-12-0 లును రిజష్టరు ఖర్చు 0-12-0 లు రు 1-8-0 లును కూడివచ్చును.

(జూలై 1922)

అధ్యక్షుఁడు,

అద్దేపల్లి లక్ష్మణస్వామి.

TITLE PRINTED AT THE RAMA PRESS, ELLORE.